The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూప్రుపు బజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) THURSDAY 27.12-1934	ప్రాఁత పత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ మార్గశిర బ॥ ౬ గురువారము ౨౩-౩-౪౪ఫ. { సంచిక ౯౩

ఆంధ్రమహాసభావాఙ్మయము

ఉచితము

ఖమ్మము మహాసభ సంబంధమైన, ఆహ్వానసంఘాధ్యక్షులయొక్కయు, అధ్యక్షులయొక్కయు, మహిళాసభాధ్యక్షురాలిగారియు ఉపన్యాసములు ముద్రితప్రతులును, కొంవస సభ నివేదిక ప్రతులును మా కార్యాలయమునందు కొన్ని ప్రత్యేకముగా మహాసభకు రాజాలకపోయిన ఆంధ్రసోదర సోదరీమణుల కంపుటకై యుంచబడినవి.

ఉపన్యాసములకొరకు అణాచీటి టికెట్లుపంపినవారలకెల్ల ఉచితముగా పంపబడును. సభకు [illegible] పనిలేదు. అందరును లాభముపొందెదరుగాక!

కార్యదర్శులు { మ. [illegible] రెడ్డి బి.ఏ. బి.ఎల్ / [illegible] హనుమంతరావు

(గత సంచిక తరువాయి)

తమాషా ముచ్చట్లు

— —

ఆటంకాలు

అసలువిషయంచెప్తామని మొదలుపెట్టినాను, సభలు మొదలుకాకముందువుంచే ఆటంకాలుప్రారంభమైనావి అమీనుసాబ్ గారు అధ్యక్షులఉపన్యాసములు ఉర్దూలో తర్జుమాచేసి మాకియ్యవలె అవిమేముచూచి మంజూరియ్యవలె. అంతవరకు చదువకూడదన్నారు. ఆగండంతప్పించుకున్నాము. సనాతనులు ఆహ్వాన సంఘాధ్యక్షుని వుపన్యాసములో హరిజనుల చర్చవున్నది. కావున అదిచదివితే చెడిపోతారుఅని బెదిరించినారు. కాలాతీతం అయినందున అదికూడా మాసేసినారు. అధ్యక్షుల వుపన్యాసంలో సంస్కార వాక్యాలువున్నవని తర్వాత పక్కీలనుపట్టుకరాండి. అగ్రిమెంటుకు ఖిలాఫుయందున్నారు. ఎట్లాగ సమాధానపడ్డారుతర్వాత.

కార్యనిర్వాహక సభ. అయితే దీనికి మంజూరీ కావలెను. సభచేయమంటూ తీర్మానాధికారులు అనిపించింది. ఈపద్ధతి యేదేశంలోలేదు విషయనిర్ణయకసభలోతీర్మానాలస్వరూపంయేర్పడుతుంది అదివద్దంటేఎట్లా. మర్నాముకాబోయ్యే తీర్మానాల్లో వెట్టిచాకిరి తీర్మానం వ్యవసాయకుల తీర్మానంవిషయములో మాట్లాడేవాళ్ల ఉపన్యాసాలు వ్రాసి మాకు కాగిదాలు చూపించాలె అన్నారట అధికారులు బడిపంతులు వ్యవహారము క్రిందాదిగింది. పిల్లలవ్యాసాలు తప్పు దిద్దినట్లైంది. అయ్యా ఇట్లామేమెన్నడుచేయలేదు. మేముబళ్లకుస్వస్తిచెప్పి చాలాదినాలైంది క్షమించండిఅన్నా వదలలేదు. తుదకుఆతీర్మానాలుఅధ్యక్షపీఠమునందేప్రవేశపెట్టబడ్డవి. మేమంతాచేతులెత్తినాము హ్యాసంతేప్యాసుఅనిపించినాము స్త్రీలసభలోతీర్మానాలు సనాతనులకు విరుద్ధముగావుండే తీర్మానాలు చేస్తున్నారాఅనిఅధికారులుఅడిగారు.

పకడ్లేవ్

మాటకు అధ్యక్షులకు బులావ్, హనుమంతరావుగారికి బులావ్, రామకృష్ణారావుగారికి హుకుం- ఎంతశాంతస్వభావులైన హనుమంతరావుగారికి కోపంవచ్చింది. తాలూకాదారుగారితో అన్నాడు స్త్రీలసభలోజరిగేది జరుగుతుంది. మీయిష్టములేకపోతే ప్రాసెక్యూషను చెయ్యండి. యిప్పుడు వచ్చినవారిని పకడ్లేవ్ చెయ్యండి అన్నారనివినికిడి- తాలూకాదారుగారున్నూ సౌమ్యస్వభావులేఅయినారు. బేరం క్షుతిమించిందనుకున్నారు. వీండ్లను సతాయిస్తే ఫాయితాలేదనుకున్నారు వ్యవసాయప్రదర్శనంవద్ద చెరుకురసము తియ్యగావుంటుందంటూఅనిఅందమాదాన్ని చూడబోయినారట

సనాతనుల సభ

యిట్లాంటికథలు కావలసినన్ని వున్నవి- యిక్కడికిభారతం అష్టాదశపర్వాలు ముగిసినవి- మూడవనాడు సనాతనులు ఊర్లో సభచేసుకున్నారట- అందులోసిగరేట్లుకాల్చేవాండ్లు క్షౌపులవాండ్లు నానారకాలవాండ్లు వర్ణాశ్రమాచారదర్జాలప్రకారము హాజర్లై అంటుముట్టుదోషాలులేకుండా చేసుకొని వర్జ్యమువగైరాలు చూచుకొని, ఏవంవిధ శుభనక్షత్ర శుభతిథిశుభగం కరణయోగమునందు సమావేశమై రెండుమూడు వేల యేండ్లనాటిముచ్చట్లంతా సాగదిసి శాస్త్రాలు చెరిగి తూర్పుపట్టి ధర్మానికిపట్టిన కర్మాన్ని కడిగేసుకున్నారట మాకథకూడ పూర్తిఅయింది- శ్రీమద్రమారమణ గోవిందోహరి!

— —

హరిజన సేవక సంఘము హైద్రాబాదు రాష్ట్రము

౧౯౩౩ సం॥ అక్టోబరు మొదటితేదినుండి౧౯౩౪ సం॥ సెప్టెంబరు ముప్పదియవ తెదీవరకు అంతమగు సంవత్సరపు నివేదిక

శ్రీయుత వామన్ నాయకు గారు అధ్యక్షపదవిని వదలుకొనినపిదప ౧౯౩౪ సం॥ జనవరి మాసమునందు రావి నారాయణరెడ్డి హైద్రాబాదురాష్ట్రీయ సంఘమునకు అధ్యక్షుడుగా శ్రీయుత జి డి బిర్లా గారిచే నియమింపబడెను. శ్రీయుతులు అర్ యస్ నాయకు మేజరుయం జి. నాయుడు, సురవరము ప్రతాపరెడ్డి గారలతో గూడిన, సలహా సంఘమొకటి (Advisory board) స్థాపింపబడి, శ్రీయుత జి డి బిర్లా గారి యంగీకారముబొందినది. అది రాష్ట్రీయసంఘాధ్యక్షులకు సలహా నిచ్చుకార్యము నిర్వహించుచుండును. అక్రింద నుదహరింపబడినవారు రాష్ట్రీయసంఘసభ్యులుగా రావి. నారాయణరెడ్డిచే నియమింపబడి, కేంద్రసంఘాధ్యక్షుల యంగీకారముబడసియున్నారు.

ఉపాధ్యక్షురాలు	శ్రీమతి పద్మజాదేవి గారు
కార్యదర్శి	బస్వంతరావు
కోశాధికారి	శ్రీయుత హరిశ్చంద్రు హెడా బి. ఏ.

సభ్యులు

శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు
,, నూరజ్ చందుగారు బి. ఏ ఎల్ఎల్. బి.
,, అరిగె రామస్వామిగారు [హరిజనులు].
,, మల్లేశ్వరరావుగారు [హరిజనులు]
,, వెంకటరావుగారు [హరిజనులు]
,, వినాయకురావుగారు కొరట్కర్
,, డాక్టరు బి. యస్ రత్నాకరు గారు.

శ్రీయుత మల్లేశ్వరరావుగారు తమ సభ్యత్వమును వదలుటచే వారిస్థానమున, శ్రీయుత కే. లక్ష్మీనారాయణ గారు (వీరుగూడాహరిజనులే) సభ్యులుగా నియమింపబడిరి.

ఈసంవత్సరమునందే, గుల్బర్గా, బీదరు, మరియు వరంగల్లుజిల్లాలకు, శ్రీయుతులు మానికునాయకు జాగీర్దారు, జీవన్ రావు మరియు పర్బురాంచందర్ రావు గారలు అధ్యక్షులుగా, జిల్లాసంఘము లేర్పాటు గావింపబడినవి. వీరు సంఘనియమానుసారము, రాష్ట్రీయ సంఘసభ్యత్వము బొందియున్నారు. సంఘము సామాన్య కార్యక్రమము నడుపుటయందుకై క్రిందిఉపసంఘమొకటి నియమింపబడినది.

రావి నారాయణరెడ్డి	అధ్యక్షుడు
బస్వంతరావు	కార్యదర్శి.

శ్రీయుత యస్. ప్రతాపరెడ్డి, బి ఏ. బి యల్. గారు
,, అరిగె రామస్వామి గారు
,, నూరజ్ చందుగారు

సభలు

నివేదికసంవత్సరమున, ఎనిమిది రాష్ట్రీయసంఘ సమావేశములును మరియు ఉపసంఘసమావేశము లెన్నియో జరిగినవి.

ప్రచారము

హైద్రాబాదునగరమున ప్రచారము గావించుటయందులకై పదునైదురూప్యముల వేతనముపై నొకప్రచారకుడు నియమింపబడెను. అతడుస్వయముగా హరిజనుడగుటచే, ఇతరహరిజనేతర హరిజనసేవకుల సహాయముచే సమంజసమైన ప్రచారము గావింపజాలెను. పట్టణమందు పజ్తిభోజనము లేర్పాటుగావించిన, వానియందెందరో హరిజనేతరయువకులు హరిజనులతో సహా సరిసమానముగా భోజనము గావించిరి

గాంధిమహాత్ముని ఆగమనము

౧౯౩౩ మార్చి నెలలో మహాత్మా గాంధి హైద్రాబాదునకువచ్చినప్పుడు సంఘోద్దేశప్రచారము, మిగుల జక్కగా జరిగినదని చెప్పిన అతిశయోక్తిగాజాలదు వేలకొలదిప్రజలచేనిండియున్న మూడు బహిరంగసభలలో నుపన్యసించుచు, మహాత్ముడు హైద్రాబాదు, సికింద్రాబాదుల యందలి ప్రజలను, ప్రస్తుతము సంఘనిర్మాణమునందుగూడు పెరిగియున్న భేదభావములను వదలవలయుననియు, హరిజనులకుగూడా సంఘమునందితరులనుభవించుచున్నహక్కులొసంగవలసినదనియు యుద్బోధించిరి. హైద్రాబాదుపట్టణమునకు మహాత్ముని ఆగమనమే ఈసంవత్సరమునందు జరిగిన ముఖ్యకార్యమని జెప్పవచ్చును. అప్పుడుకార్యదర్శిగా పనిచేయుచున్న రావి. నారాయణరెడ్డి,వార్ధాకువెళ్లి అచ్చటనివసించుచున్న మహాత్ముని ఈరాష్ట్రమున కాహ్వానించుటకై కార్యనిర్వాహకవర్గమువారిచే నియోగింపబడెను. మహాత్ముడు హైద్రాబాదున కొక్కదినమునకంటె నెక్కువనొసంగజాలకపోయెను ౧౯౩౪ మార్చినెల తొమ్మిదవతేదీన, హైద్రాబాదునకు మహాత్ముడు విచ్చేసెను. అంతకుపూర్వము సుమారు రెండుమాసములనుండి. సంఘ కార్యనిర్వాహకులు, మహాత్ముని ఆహ్వానించుటకై తగుప్రయత్నము లారంభించిరి. ఆహ్వాన సంఘమొకటి స్థాపింపబడెను. దానియందు ముఖ్యకార్యకరులు హరిజనసేవకసంఘ కార్యనిర్వాహకులేయైయుండిరి. ఈ సందర్భమున సంఘకార్యదర్శి వరంగల్లుజిల్లా పర్యటనముగావించెను. మహాత్ముని ఆగమనము హరిజనసేవకసంఘమునకు మిక్కిలి లాభకారియాయెను. హైద్రాబాదు సికింద్రాబాదు పట్టణములయందు, కల్దారు రు. ౧౦౨౧౩/-/- ల చందా వసూలుగావింపబడెను. ఈ మొత్తములోనుండి నూటికి ౭౫ చొప్పున రాష్ట్రీయసంఘ ఉపయోగమునకై యొసంగబడినవి ఈ మొత్తము హరిజనులయభివృద్ధికై ప్రత్యేకముగా ఉపయోగింపబడవలయునని నియమింపబడినది. దీనివలన సంఘపు ఆర్థికస్థితి సమంజసమైన రూపము దాల్చినది మహాత్ముని ఆగమనము, ఆకరణీయమైనవారి ఉపన్యాసములు హిందూసంఘసభ్యుల హృదయచలనము గావించినవి. సంఘ కార్యనిర్వాహకుల యాటంకములెన్నియో దూరముగావింపబడినవి.

పూర్ణాహూతి వుత్సవము

గాంధీమహాత్ముని హరిజనయాత్ర పూర్ణాహూతి ఉత్సవము హైద్రాబాదుపట్టణమునందు ౨౯ ఆగస్టు ౧౯౩౪ తేదీన జరుపబడెను. తెలుగు హిందీభాషలలో ౩౫౦౦ కరపత్రములు పట్టణమందంతయు పంచబడెను. ఆనాడుఉదయము వాలంటీర్లు జట్లులు హరిజననివాస స్థలములకు వెళ్లి యనుభవోపపాదనములతో, వారోగ్యరక్షణమునకై వారికి పాఠములు గరపిరి. సుమారు ౩౫౫ హరిజనబిడ్డలకు, పేదదీర్పు తలంటుస్నానములు గావింపబడెను. ౫౦ మందిబిడ్డలకు భోజనమొసంగబడెను. ఇతరులకు మిఠాయిపంచబడెను. ౩౩ జతల వుస్తులు నిరుపేదబిడ్డలకొసంగ బడెను. కొన్నిచోట్ల మంగలివృత్తిగలవాలంటీర్లు పిల్లలకు క్షౌరములుచితముగా గావించిరి. మొత్తము ౯ హరిజనులు హిందూసంఘము యొక్క అంగమైన సభ్యులుగాపరిగణింపబడిరి. సాయంత్రము వివేకవర్ధని థియేటరులో శ్రీయుత వామననాయకు జాగీర్దారు గారి యధ్యక్షతన యొక బహిరంగసభ జరుపబడెను సభికులు ౫౦౦ పైగా వచ్చియుండిరి. ప్రపథమున మానవసమాజమును, అందులోముఖ్యముగా హిందూసంఘమును, పునరుద్ధరించుటకై మానుష్యశక్తికమించిన ప్రయత్నమునకై గాంధి మహాత్మునికి కృతజ్ఞత యర్పింపబడెను. ౧౯౩౨ సెప్టెంబరుమాసమున, బొంబాయిలో గావింపబడి, హరిజనులకు హిందూసంఘమునందు సమానహక్కులుండునట్లుగా వర్తించుతీర్మానము ఆమోదింపబడెను. ఉపసంహారముగా పురపాలకసంఘమున, హరిజనప్రతినిధి కొకటికిస్థలమొసంగినందులకు మహాఘనతవహించిన శ్రీనిజాంప్రభువు గారికికృతజ్ఞతావందనము అర్పింపబడెను పూర్ణాహూతి ఉత్సవము గుల్బర్గాజిల్లాసంఘము వారిచేగూడా జరుపబడెను.

గాంధీ మహాత్ముని జన్మదినోత్సవము

గాంధిమహాత్ముని జన్మదినోత్సవము హైద్రాబాదు పట్టణమునందు ౨ అక్టోబరు ౧౯౩౦ తేదీన హరిజన సేవక సంఘము పక్షమున జరుపబడెను ౫౦౦ రూప్యముల విలువగల ఖద్దరు యింటింటికితిరిగి విక్రయింపబడెను. వాలంటీర్లు జట్లులు హరిజనపేటలలోకివెళ్లి మ్యాజికుల్యాంటర్ను మరియు టెంపరెన్సు చార్టు (Magic lantern and Tenperance-charts) ద్వారా ప్రచారము గావింపబడెను. హరిజనబిడ్డలకు అభ్యంగస్నానములు గావింపబడెను హరిజనోద్ధారణకై యింటింటకితిరిగి రు. ౨౦౪/౧౪/- రూప్యములచందా ప్రోగు గావింపబడెను. ప్రభుత్వమువారు బహిరంగసభజరుపుటయందుకై ౨౦౦౦ (రెండువేల) నామాలుల వానరులు కోరగా, సభ ఆపివేయవలసివచ్చినది.

విద్య

వసతి గృహములు

హైద్రాబాదు పట్టణమందు నలుగురువిద్యార్థులతో హరిజనవిద్యార్థి వసతిగృహమొకటి స్థాపింపబడి, కొన్నియనివార్యమైనకారణములచేవది ఆపివేయబడెను. అందుకు సొకటి సంఘపుఆర్థికదుస్థితి. గాంధీ మహాత్ముని ఆగమన సమయమున ప్రోగు గావింపబడిన డబ్బుతో నైవసతిగృహమును పునరుద్ధరింప సంఘమునిశ్చయించినది. ఈవిషయమును మహాత్ముని సందర్శనమూయందు స్థలాంతరమున ప్రచురింపబడియున్నది. కావున చదువరులుగ్రహించెదరుగాక.

బీదరుజిల్లాయందు ౧౫నుండి విద్యార్థులుగల యొకహరిజనవసతిగృహము ఆజిల్లాశాఖవారిచే నడుపబడుచున్నది. దానికి రాష్ట్రీయసంఘమువారు మాసమునకు పదిరూపాయీలొసంగుచున్నారు.

బేగంపేటయందలి కన్యాగురుకులమునందు నలుగురుహరిజనవిద్యార్థినులు గలరు. రాష్ట్రీయసంఘమువారి సంస్థకు హరిజనవిద్యార్థినులకై మాసమునకు ఏనిమిదిరూపాయీల చొప్పున యొసగుచున్నారు.

పాఠశాలలు

వివిధ జిల్లాలలోని హరిజనపాఠశాలల పట్టిక

బీదరు	౨ పాఠశాలలు
వరంగల్లు	౨ ,,
మహబూబ్‌నగర్	౧ ,,
నల్లగొండ	౨ ,,
హైదరాబాదు మరియు అత్రాఫుబల్దా జిల్లా	౪ ,,
నిజామాబాద్ జిల్లా	౨ ,,
గుల్బర్గా	౩ ,,
కరీంనగరు	౧ ,,
ఔరంగాబాదు	౧ ,,
మొత్తము,	౧౭ పాఠశాలలు

దీనియందేగాక [illegible] పాఠశాలలకు సంఘము [illegible] సహాయము నిచ్చుచున్నది. రాష్ట్రీయసంఘము క్రింది పాఠశాలలకు సహాయము నొసంగుచున్నారు.

గుల్బర్గాయందలి పాఠశాలకు మాసమునకు రు ౫
బీదరుజిల్లాయందలి ఉద్గీరు హరిజన పాఠశాలకు మాసమునకు రు ౫
భువనగిరి హరిజన పాఠశాలకు మాసమునకు రు ౫
పెద్దమడెపు ఖమ్మంతాలూకా హరిజన పాఠశాలకై మాసమునకు రు ౩
భీమనపల్లి (కల్బర్గాజిల్లా) హరిజనపాఠశాలకు మాసమునకు రు ౫
కొప్పల్ (సాలార్జంగు [illegible] స్టేటు) హరిజన పాఠశాలకు మాసమునకు రు ౫

విద్యార్థి వేతనములు

రాష్ట్రీయసంఘమువారు [illegible] విద్యార్థివేతనములు క్రింది తరగతి విద్యార్థులకిచ్చుచున్నారు. కేంద్ర సంఘమువారిచే [illegible], విద్యార్థివేతనములుగా మాసమునకు రు ౩౦ లభించుచున్నవి. [illegible] హైదరాబాదు పట్టణమందలి సైన్సు కాలేజియందు విద్య నభ్యసించుచున్నారు.

ఈ ౪౭ వెలగల పుస్తకములు పలకలు కాగిదములు హరిజనవిద్యార్థుల కుచితము గా పంచబడినవి.

బీదరుజిల్లాయందలి ౧౫ మంది హరిజనవిద్యార్థులకు చారిబడిఫీజులకై రు ౨౫ ఒసంగబడినవి.

వైద్య సహాయము

హైదరాబాదు పట్టణమం [illegible] శ్రీమతి విశాలదాసుగారి యాధీనములోనొక ఆయుర్వేద [illegible] వైద్యాలయము ఆరంభింపబడినది. వివిధహరిజనబస్తీలకు వీరు వెళ్లి రోగులకుచితముగా వైద్యసహాయము గావించుచున్నారు.

వివిధ సహాయములు

రు. ౧౦౦ విలువగల వస్త్రలు నిరుపేద హరిజనుల కుచితముగ నొసంగబడినవి.

అత్రాఫుబల్దా జిల్లాయందలి నాగిరెడ్డిపల్లెయందు గ్రామమున రు ౧౩౦ వెచ్చించి హరిజనుల బావి బాగుచేయింపబడినది.

ఆదాయవ్యయ పట్టిక

ఆదాయము.	రు. అ, పై.
౧. గతసంవత్సరపు నిలువ	౩౫౭-౬-౪
౨. స్థానిక విరాళములు	౩౧౨-౪-౦
౩. అప్పుగానిచ్చినడబ్బు తిరిగివచ్చినది	౭౬-౯-౦
౪. గాంధీమహాత్మునకు ప్రోగుగావించిన మొత్తములోనుండి అప్పు	౨౩౦-౦-౦
౫. కేంద్రసంఘమువారిచే, యొసంగబడిన మొత్తము.	౫౩౪-౬-౪
౬. రఘుమల్ విద్యార్థివేతనములకై ముట్టినమొత్తము.	౫౧-౧౧-౭
౭. అప్పుదెచ్చిన మొత్తము	౪౭-౩-౪
౮. ముతఫర్రికు	౭-౦-౦
౯. విద్యార్థి వసతిగృహమునకై ప్రత్యేక విరాళములు.	౨౦౪-౧౪-౬
మొత్తము. రు.	౧౭౩౪-౭-౧౦

వ్యయము

పరిపాలన (Administratiom)

	రు.అ.పై
౧. పరిపాలన ఉద్యోగులకు వేతనములు	౯౬-౬-౦
౨ ప్రయాణవ్యయము, బాడిగలు	౧౫౪-౩-౦
౩. ఆఫీసు ఖర్చు	౧౩-౦-౦
౪. వార్తాపత్రికలు పుస్తకములు మొదలగునవి	౪-౬-౦
౫. కాగితములు కలములు మొదలగు స్టేషనరీ	౨౬-౫-౨
౬. టెలిగ్రాములు	౨-౧౪-౪
౭. [illegible]	౨౧-౩-౪
౮. ముతఫర్రికు	౨౩-౨-౬

ప్రచారము (Propaganda)

౯. భజనలు, సభలు మొదలగునవి	౩-౯-౪
౧౦. కరపత్రముల ప్రచురణమునకు	౨౨-౧౧-౬
౧౧. మ్యాజిక్‌లాంతరులు ప్రదర్శనములు	౧౯-౨-౭
౧౨. ప్రచారకుల ప్రయాణపుఖర్చు	౩౫-౭-౨
౧౩. ముతఫర్రికు	౧౦-౧౨-౧౦

అభివృద్ధికార్యము (Welfare-Work)

౧౪. పాఠశాలలపై వ్యయము	౧౧-౩-౨
౧౫. పాఠశాలలకు సహాయము	౩౦-౧౨-౦
౧౬. విద్యార్థివసతిగృహముపై వ్యయము	౨౭౭-౬-౩
౧౭. విద్యార్థివసతిగృహములకు సహాయము...	౧౬-౭-౦
౧౮ పుస్తకములు, స్లేట్లు, కాగితములు మొదలగునవి	౬౭-౪-౬
౧౯. విద్యార్థివేతనములు	౧౧౪-౭-౦
౨౦. బట్టలు, సబ్బులు మొదలగునవి	౮౪-౯-౪
౨౧. వైద్యసహాయమునకై	౫౩-౭-౦
౨౨. ముతఫర్రికు సహాయము	౫౯-౦-౭
౨౩. ప్రచారకులు [illegible] వారి వేతనములు	౨౬౩-౧౨-౦
౨౪. ,, ,, ప్రయాణవ్యయములు	౧-౦-౦
౨౫. రఘుమల్ [illegible] వేతనము లొసగినది	౬౩-౪-౩
౨౬. జిల్లాసంఘములకు అప్పుగానిచ్చినది	౫౧-౪-౦
౨౭. అప్పులిచ్చినవి (గతసంవత్సరము పనులుగావించు కడనవారితో)	౧౩౧-౯-౬
౨౮. నిలువ మొత్తము	౩౦౨-౧౧-౬
మొత్తము	౧౭౩౪-౭-౧౦

గాంధీమహాత్మునిచే ప్రోగుగావింపబడిన మొత్తమునకు రాష్ట్రీయ సంఘమువారు కేంద్ర సంఘమున కర్పించిన అంచనావివరములు.

గాంధీమహాత్మునిచే హైదరాబాదు రాష్ట్రమున కల్ల రు. ౧౦౨౩/-/- లు ప్రోగుగావింపబడెను. దీనియందు రావు బహద్దూరు వెంకట్రామిరెడ్డి గారు హరిజనోద్ధరణమునకై యొసంగిన రు. ౧౯౦౦/-/- లు నుండి [illegible] రు. ౧౬౫౨/-/- మినహాయింపగ మిగులునది కల్గా రు. ౭౫౬౭/-/- లు ప్రోగుగావించిన మొత్తము [illegible] నుండి ఆరువంతులు నియమానుసారముగ ఉమిగిలిన మొత్తముయందుండి రాష్ట్రీయసంఘమునకు ప్రతిశత ౩౫ చొప్పున హరిజనోద్ధరణకై లభించినవి.

ఈ మొత్తము రెండుసంవత్సరములలో నుపయోగపడునట్లుగా నియమింపబడినది. రు ౭౫౬౧/-/- యొక్క ప్రతిశతడెబ్బదియైదు రు. ౬౪౨౧/-/- లుగు నగాన నీమొత్తము నకంచనా గావింపబడినది.

	రూ.అ.పా
౧. రెండునూతన పాఠశాలలు యారంభించుటకు	౪౫౦-౦-౦
౨. ఏడుపాఠశాలలకు సహాయము	౭౨౦-౦-౦
౩. విద్యార్థివసతిగృహములకు సహాయము	౫౩౦-౦-౦
౪. విద్యార్థి వేతనములు	౫౩౦-౦-౦
౫. సబ్బులు, బట్టలు మొదలగువానికై వ్యయము	౨౨౦-౦-౦
౬. పుస్తకములు కాగిదములు, కలములు మొదలగువానికై వ్యయము	౨౨౦-౦-౦
౭. వైద్యసహాయము	౧౭౫-౦-౦
౮. వివిధములు	౧౭౫-౦-౦
౯. పైవిచారణజేయువారి వేతనములు	౫౩౦-౦-౦
౧౦. ప్రయాణవ్యయములు	౧౭౫-౦-౦
౧౧. హైదరాబాదు పట్టణమునందు విద్యార్థి వసతిగృహము	౨౬౦౦-౦-౦
మొత్తము	౬౪౨౧-౦-౦

వివరములు

ఈ స్కీమంతయు రెండుసంవత్సరములకై నిర్ణయింపబడినది. పైనుదహరింపబడిన వివరము క్రిందనీయబడియున్నవి.

౧. ఈ రెండు పాఠశాలలలోనొక [illegible] హైదరాబాదు పట్టణమునందలి [illegible] యందును, రెండవది [illegible] నొక గ్రామమునందొక పాఠశాలయు, రా ష్ట్రీయసంఘపు [illegible] క్రింద యారంభింపబడును. విటికై నెలకు ౧౭ రూపాయిల వ్యయము అంచనా వేయబడినది.

౨ క్రిందపాఠశాలలకు సహాయము.

౧. భువనగిరియందలి హరిజన పాఠశాల, మాసమునకు రు ౫
౨. హైదరాబాదు పట్టణమునందలి [illegible] హరిజన పాఠశాల. ,, ,, ౫
౩ బీదరుజిల్లాయందలి ఉద్గీరు హరిజన పాఠశాల, ,, ,, ౫
౪. కల్బర్గాపట్టణమందలి హరిజన పాఠశాల. ,, ,, ౬
౫. బీదరు పట్టణమునందలి హరిజనపాఠశాల. ,, ,, ౫
౬. ఖమ్మం తాలూకాయందలి పెదమడెపు గ్రామ హరిజన పాఠశాల ,, ,, ౩
౭. వరంగల్లు జిల్లాయందలి [illegible] హరిజన పాఠశాల ,, ,, ౨

మొత్తము ,, రు. ౨౭

౩. విద్యార్థి [illegible] సహాయము [illegible]

౧. బీదరుపట్టణమునందలి హరిజన [illegible] ,, ౧౦
౨ బేగంపేటయందలి [illegible] హరిజన విద్యార్థి [illegible] ,, ,, ౭
౩. సహాయము [illegible] ,, ,, ౪

౪. విద్యార్థి [illegible]
౭ విద్యార్థివేతనములు [illegible] ౧ చొప్పున మాసమునకు రు. ౭
౪ విద్యార్థివేతనములు [illegible] ౨ చొప్పున మాసమునకు ,, ౭
౨ విద్యార్థివేతనములు [illegible] ౩ చొప్పున మాసమునకు ,, ౬

౫ సబ్బులు, బట్టలు మొదలగువాని [illegible].

౧ హైదరాబాదు పట్టణమునకు	రు. ౬-౨-౭-౦
౨ గుల్బర్గాజిల్లాకు	,, ౫-౨-౭-౦
౩ బీదరుజిల్లాకు	,, ౫-౨-౭-౦
౪. వరంగల్లుజిల్లాకు	,, ౫-౨-౭-౦
మొత్తము	రు. ౨-౨-౭-౦

౬ పుస్తకములు, కాగిదములు [illegible] వానిసహాయము.

౧. హైదరాబాదు పట్టణమునకై	రు. ౬-౨-౭-౦
౨. గుల్బర్గా జిల్లాకై	,, ౫-౨-౭-౦
౩. బీదరుజిల్లాకై	,, ౫-౨-౭-౦
౪. వరంగల్లు జిల్లాకై	,, ౫-౨-౭-౦
మొత్తము	రు. ౨-౨౦-౭-౦

౭ వైద్యసహాయము.
హైదరాబాదు పట్టణమునకు ,, ౧౪౧-౦-౦
గుల్బర్గా, వరంగల్లు మరియు బీదరుజిల్లాలకై ,, ౧౩౦-౦-౦

౮ వివిధవ్యయములు.
మంచినీళ్ల బావులను బాగుచేయించుట అగ్నికాహుతియైన [illegible] సహాయము. పాఠశాలలయిండ్లను బాగుపరచుట మొదలగు వానికి రు. ౧౭౫-౦-౦

౯. పైవిచారణ జేయువారలకొరకు మాసమునకు రు. ౨౨-౦-౦ వేతనము [illegible] వీరు తమవేళయంతయు ఈకార్యమునకే [illegible]. రు. ౫౩౦

౧౦. ప్రయాణవ్యయములు. రు. ౧౭౫-౦-౦

౧౧. ఒకవిద్యార్థి వసతిగృహము హైదరాబాదు పట్టణమునందు. హరిజన విద్యార్థులకై నెలకొల్పబడును. రు. ౨౬౦౦

తృతీయాంధ్రమహాసభ

తృతీయాంధ్ర మహాసభయందు, హరిజనులకు సంబంధించిన, తీర్మానమును ప్రోసిడ్ చేయుటచే హరిజనసంఘమునకెంతయును మిక్కిలి అపకారము జరిగినది. ఇట్టిపరిస్థితులుత్పన్నమగుటకు బాధ్యులెవరో, యింకను విశదముగా తెలియలేదు. విషయనిర్ణయ సభయందుగూడా నీవిషయము తగినంత విపులముగా చర్చింపబడలేదు. చిన్నతీర్మానములో ప్రయత్నించి. విషయనిర్ణయ సభయందు అతీర్మానముపై చర్చకు ఆజ్ఞయొసంగక పోవుటయందేదో రహస్య మిమిడియున్నట్లు తోచును. విచారకరమగు పరిస్థితులకు బాధ్యులెవరో, ఆంధ్ర సంఘమువారైనను, లేక [illegible] వారైనను విపులముగా ప్రకటనము గావించి సమంజసమని వాయభిప్రాయము, దీనివిషయమై ఎన్నియో అపోహలు ప్రబలియున్నవి వివిధులు వివిధాభిప్రాయములు గలిగియున్నారు. కొందరు దీనిబాధ్యతనహ్వాన సంఘముపై కొందరు ప్రభుత్వముపై మరికొందరు [illegible] మోపుచున్నారు. సందేహనివారణము తప్పక జరుగవలసి యున్నది.

ఎవరుతీరని బాధ్యులైనను, తీర్మానము ప్రోసిడ్‌చేయుటచే, ఒకపవిత్రమైన కార్యము [illegible] విచారపడునట్లు [illegible] హరిజనోద్ధరణమునకు [illegible] తీర్మానము ప్రవేశపెట్టి [illegible] ఆంధ్రులందరును నగవలసి యున్నది

ఈకారణముచే నిరుత్సాహపడవలసిన అవసరమేమి యుండదు. ఏనష్టము హరిజనోద్యమమున కీతీర్మానమును త్రోసివేయుటచే కలిగినదో దానిని నిర్మాణకార్యక్రమముచే పూర్తిగావించు కోవలయును. రాబోవుచతుర మహాసభవరకు నైజామాంధ్ర దేశమునందు, హరిజనోద్ధరణ నిర్మాణకార్యక్రమము, ప్రస్తుతము జరుగుచున్న దానికంటె ఎన్నియోరెట్లెక్కువగా జరుపవలయును. అట్లుగావించినచో మహాసభ యందుజరిగిన అవమానకరమైన విషయములకు తగినప్రత్యుత్తరమిచ్చినటులౌను. దీనికైయేను ఆంధ్రయువకులను యుద్బోధించుచున్నాను. యువకులు దలంచిచో చేయజాలనికార్య మీ విశాలప్రపంచమునందు లేదనియే నాదృఢనమ్మకము.

ఇదే పత్రికయందు స్థలాంతరమున ప్రచురింపబడిన కార్యక్రమ రిపోర్టును తెల్పడించు వందులకు మిక్కిలి సంతోషించుచున్నాము. తీర్మానముత్రోసివేయు జాలినావుని తత్ప్రత్యర్థులు సంతోషింప నవసరములేదు. తీర్మానములకంటె ఎన్నియోరెట్లెక్కువప్రాముఖ్యతగల నిర్మాణకార్యక్రమము అతిత్వరముగా జరుగుచున్నది ఎన్నిఆటంకములు గలిగినను జరుగుచుండగలదని ఘంటాపథముగ చెప్పగలను.

రాబోవుసంవత్సరము ఇంతకంటెను సమంజసమైన కార్యక్రమరిపోర్టును ప్రచురింపగలమను ఆశాలోచనములతో సెలవుగైకొనుచున్నాను.

ఇట్లువిన్నవించు
రావి. నారాయణరెడ్డి
అధ్యక్షుడు హరిజనసేవకసంఘము

కృతజ్ఞత

శ్రీయుత శాకెట్టి దశరథంగారు (కిరాణీవ్యాపారులు) ప్రతాపరుద్ర గంథాలయమునకు కృష్ణాపత్రికను ఒకసంవత్సర చందాదయచేసి, వారికి గ్రంథాల యోద్యమమునందుగల ఉత్సాహమును ప్రకటించిరి. నిజాంబాదు పట్టణవ్యాపారులు వారిమార్గము అనుసరింప ప్రార్థించుచున్నారు.

ఇట్లు
నిజామాబాదు ౬-౩-౪౪ } ప్రతాపరుద్ర గ్రంథాలయకార్యదర్శి
ఎన్. గంగారెడ్డి

నిజాము రాష్ట్ర తృతీయాంధ్రమహాసభ ఖమ్మము

తృతీయాంధ్రమహాసభా సమావేశ సమయమున, ఖమ్మంమెట్టు పురవాసులు, సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్య శిఖామణులగు శ్రీయుత డాక్టరు కొత్త వెంకట నారాయణగుప్త గారు తమస్వేచ్ఛసహా విచ్చేశి సభామంటపావరణములో ఔషధాలయమును స్థాపించి, మహాసభకువిచ్చేసిన జనులకు వ్యయప్రయాసలకోర్చి వినుగుచెందక నాలుగురోజులు వందలకొలదిఅస్వస్థులకు చికిత్ససలిపిరి:

మహాసభయందు డాక్టరుగారు తమ ఉదారమును వెల్లడించి ఉచితముగా ప్రజలకుచికిత్స సలిపినందులకు మాఆహ్వానసంఘమువారు కృతజ్ఞతావందనము అర్పించుచున్నారు.

ఇట్లు
అ. జీడికంటి రామారావు,
ఆహ్వానసంఘాధ్యక్షుడు
ఊటుక్కూరు వెంకటరామారావు,
ఆహ్వానసంఘ కార్యదర్శి

తృతీయాంధ్ర మహాసభ ఖమ్మం

బాలికలఉన్నత పాఠశాల నిధి

వసూళ్లు

	రూ. అ. ప.
౧. పాటబండ రఘుపతిరావుగారు	౧౦-౦-౦
౨. ముల్లుకిష్టయ్యగారు	౫-౦-౦
౩. బొల్లేపల్లి వెంకటరంగారావుగారు	౧౦-౦-౦
౪. కృష్ణాకోట్సు	౫-౦-౦
౫. ఫీలుఖానా వైశ్యసంఘము	౧౧-౦-౦
౬. జకల పూర్ణానందగుప్తగారు, మద్ది పిచ్చయ్యగుప్తగారు, అర్వపల్లి సూర్యనారాయణగుప్తగారు, కొండ రామయ్యగుప్తగారు	౨౦-౦-౦
౭. ముగ్గల రేజను గారు ఖమ్మం	౧౦-౦-౦
మొత్తము రు.	౭౧-౦-౦

పంచె లో బాలికలచే వసూలు చేయబడినవి

పాటీలు రూపాయలు	౪౬-౦-౦
అర్ధరూపాయలు	౩-౮-౦
పావులాలు	౮-౧౨-౦
బేడలు	౫-౯-౦
ఒకణాలు	౬-౧౦-౦
మురాదీ	౨-౫-౬
రూ.	౭౩-౧౧-౬
,,	౪౧-౦-౦
మొత్తము రు.	౧౧౪-౧౧-౬
ఖర్చు	౧౮-౫-౬
,,	౨-౦-౦
,, రూ.	౨౦-౫-౬
మంగళహారతిలో వసూల్లు ఖద్దరు	౦-౯-౩
హోలీ	౧-౩-౯

వాగ్దత్తములు

౧. పులిజాల వెంకటరంగారావుగారు	౫౦-౦-౦
౨. గాదేపల్లి జగన్నాథంగారు ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని	౧౦-౦-౦
౩. వాసుదేవ మొదల్యారు గారు	౧౦-౦-౦
౪. మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు	౫-౦-౦
౫. ఆయితంరాజా జీడికంటి రామరావుగారు	౧౫-౦-౦
౬. వరహరి శాస్త్రిగారు	౨౫-౦-౦
౭. బత్తుల బసవయ్యగారు	౫-౦-౦
౮. పదిలభిచ్చంగారు	౫-౦-౦
౯. రావులపాటి సీతారామరావుగారు	౪-౦-౦
౧౦. మామునూరు రాజేశ్వరరావుగారు	౫-౦-౦
౧౧. పీతమ్మగారు వెంకట్రామారావు	౫-౦-౦
౧౨. అర్వపల్లి నరసింహమూర్తి గారు	౫-౦-౦
౧౩. కారేపల్లి యువజనసంఘము	౨౫-౦-౦
౧౪. మిర్యాలగూడెం గ్రంథాలయము	౫-౦-౦
౧౫. ఎస్. రామస్వామిగారు	౫-౦-౦
౧౬. వైడి. హనుమయ్యచౌదరిగారు	౧౦-౦-౦
౧౭. అయుతరాజా రుక్మిణమ్మగారు	౨-౦-౦
౧౮. తడికమళ్ల రాఘవశర్మగారు అన్నవరం మిర్యాలపేట	౨-౦-౦
౧౯. విద్యార్థిసంఘం నల్లగొండ	౩-౦-౦
౨౦. బోయినపల్లి వెంకటరామనరసింహారావు షేకేట నల్లగొండ	౫-౦-౦
౨౧. ఒకహరిజనుడు (బస్వంతరావు)	౧-౦-౦
౨౨. సీతారామాంజనేయులు ఠరక గ్రంథాలయము సింగరేణి కాలరీస్	౫-౦-౦
౨౩. వనం వెంకటనరసింహారావుగారు	౫-౦-౦
౨౪. గౌరీశంకరవర్మగారు	౫౦-౦-౦
౨౫. రేవడిచర్ల మిర్యాల చినరామయ్యగుప్తగారు	౨-౦-౦
౨౬. పదిలె నారాయణగారు తూటి కుంట్లఖమ్మం చింతనేనిపోడు	౨-౦-౦
౨౭. కొండ్లపల్లి విశ్వబ్రాహ్మణమహాసభ కొల్లాపురం చింతపెల్లి రాఘవాచార్యులుగారు	౫-౦-౦
౨౮. మండముల రామచంద్రరావుగారు	౫౦-౦-౦
మొత్తము రూ.	౩౨౧-౦-౦

సమకాలికాభిప్రాయము

"రహబరెదక్కన్" (౧౩--౩--౪౪ ఫ.) మహాజరు

* * * * *

వ్యవసాయకులస్థితులు ప్రపంచమునందలి ఏభాగములోను ఇంతను బాగుపడలేదు కనుక నల్లగొండరైతుల మహజరులో వివరింపబడిన కష్టపరిస్థితులు వారికి కలిగినవన్నచో ఆశ్చర్యపడవలసిన పనిలేదు రైతులు మనరాజ్యముయొక్క ఆదాయమందిరమునకు స్తంభములు వారిదౌర్బల్యము ప్రభుత్వాదాయముయొక్క దౌర్బల్యము. వారికొరకు స్థిరమగుఏర్పాటులు ప్రభుత్వమువారు ఆలోచించి చేసెదరుగాక! అది జరుగుచేయుండుదు కొని తత్క్షణమే చేయవలసినసహాయము అత్యవసరము గానున్నది. అదజరుగనిచో ఎంతోనష్టము వాటిల్లగలదు. వీరికోరికలు న్యాయమైనవి. నిష్పాక్షికమైన మంచికమిషనుఏర్పాటుచేసి వీరికష్టముల విచారణ సలుపవలయును. అమీరాదటు తేలిన సంగతులనుబట్టి వీరికష్టముల నివారించవలయును.

"ముషీరెదక్కన్" (౧౬--౩--౪౪ ఫ.)
నారాయణపురము రైతులమొర

* * * * * *

వీరి ప్రార్థనలివి:

[౧] బందోబస్తువారు ఏర్పరచిన హెచ్చుపన్నులు తగ్గించి భూములస్థితినిబట్టి పన్నులుఏర్పరచవలెను. [౨] జేరేకొప్పు భూములమీద ఖుష్కీధారా తీసికొనవలెను [౩] జాగీరుగాఉన్నకాలములో ఏర్పడిన జలాధారములను వెంటనేమరమ్మతుచేయించవలెను [౪] ఈసంవత్సరపు మొదటికిస్తు రెండవకిస్తు రైతులకు చెల్లించుటకై సెలవుమాఫుచేయవలెను. అరికదుస్థితివలన రైతులు, భూస్వాములుకష్టదశలో నున్నమాటవాస్తవము కనుక వారిస్థితిగతులనుగమనించి న్యాయమైన మేరవరకు వారికిసహాయము చేసి, వారినివిపదంబుధిలో పడకుండ నిలుపుటకర్తవ్యము.

వ్యవసాయశాఖ నాజముగారి కోయంబత్తూరు ప్రయాణము

చెరుకుపంట కర్మాగారము చూచుటకై వీరు కోయంబత్తూరు వెళ్లుచున్నారు కోయంబత్తూరులో చెరుకుపంట నిపుణుడగు రావుగారు ప్రభుత్వముతాలి అతిథిగృహమున నున్నారు. చెరుకుపంటకు మనరాజ్యమున మంచి అనుకూలములు కలవనియు, ప్రభుత్వమువారు సిద్ధపరచిన స్కీము జయప్రదమగునవనియు, ఇట్టి కర్మాగారములలో ఇచ్చట ఏర్పడిన న్న కర్మాగారము మొట్టమొదటిదనియు రావుగారుచెప్పిరి.

శ్రీ శ్రీ శ్రీ మహారాణీగారు

అవురంగాబాదులో శ్రీవారుమహమ్మదీయ సాధువులసమాధుల దర్శించిరి.

ఉద్యోగముపొడిగింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయమునకై పుస్తకముల భాషాంతరీకరించుటకైనిర్ణ[illegible]ంపబడినకొందరియుద్యోగములను మ. ఘ. వ. ప్రభువుగారు[illegible] వత్సరమువరకు పొడిగించిరి.

హోంసెక్రెటరీగారి ప్రయాణము

నవాబు జాఫర్ జంగు బహద్దరు హోంసెక్రెటరిగారు సర్కారిపనిమీద అలహాబాదు వెళ్లినారు. వారివెంట గులాంపంజాతన్ మదద్గారుసాబకూడ వెళ్లినారు.

శాసననిర్మాణసభ

౧౯ బహమన్ నాడు దీవాని అదాలతుల ఖానూనుల సవరణ ఖానూనుగురించి చర్చించుటకు సెలెక్టు కమిటీసభ జరిగినది. ఇకముందు సభలో పెట్టబడునట!

నిజామాబాదులోసభ

రైల్వే ఉద్యోగస్థులు „బాలురదినము" చాల ఉత్సాహముతో జరిపిరి. అధికారులు, వకీలు మొదలగువారు వచ్చిరి. బాలురకు బహుమానములు పంచిపెట్టబడెను.

ఆత్మహత్య

నగరములో ఒకబ్రాహ్మణుడు తనకుమారుని జేబులో నుండి నాలుగురూపాయలు తీసికొనెనట. కుమారుడు అడుగగా లేదనితరువాత పట్టుబడెనట! ఇది బయటపడినందుకు రవమానము పోయెననుకొని కత్తితో పొడుచుకొని ప్రాణములుపోవిను!

తప్పుజంత్రీలు

రంజాను నెలను గూర్చి తప్పుజంత్రీలుకొన్ని వెలువడినందున వానిని కొత్వాలుగారు జప్తుచేసికొనినారు

దక్కను మానవసేవాసమితి

(విలేఖరి) ౨౧-౨-౧౯౩౮

హనుమకొండనుండి భజనపార్టీయును, ప్రచారకులును వరంగల్లునకు పోయిరి. ౧౯ వ తేదినాడు సాయంకాలము ఆజంజాహీ మిల్లులపనివార్లకు బహిరంగసభయొకటి సమావేశపరుపబడెను. ౨౦౦౦ మంది పనివాండ్రు మిల్లుకాంపౌండులో సమావేశమైరి. సాంగయియున్నగు వత్తుపరార్థముల నిషేధించవలెనని నోరులేని జంతువులయెడ దయనుచూపవలయునని బోధించునట్టియు గీతములు పాడబడెను. మాటాడలేని జంతువుల బాధను బోధపరచు బొమ్మలు చూపింపబడెను. మరునాడు ౧౦వ తేదినాడు వరంగల్లులోనె ఇమారల్లీ కొళయ్యగారితోటలో స్థానిక సాహుకార్లసభయొకటి సమావేశపరుపబడెను. ౫౦ మంది సాహుకార్లు వచ్చి యుండిరి.

ప్రచారకులు తర్వాత రాయపర్తికి పోయిరి. అక్కడ వారు ౧౧ తేదినాడు రాత్రి [illegible] గంటలకు [illegible] గంటలవరకు యుక్తిల్ణ్ ప్రదర్శనము చేయగా ౧౦౦౦ మంది గ్రామస్థులు చూడవచ్చిరి.

తర్వాత మండలివారు సాంఘికమహాసభకు పోవుటకై ఖమ్మంమెట్టునకు వెళ్ళిరి

అందరియందును సమదృష్టి

ఆంధ్ర సోదర సోదరీమణులకు విజ్ఞప్తి

తేది ౨౭-౨-౩౮ న రోజున వరంగల్ పట్టణపు శ్రీరామలింగేశ్వర దేవాలయమునందు, అపుర కొట్టుకుర్తి, వైశ్యయువజనులచే సమావేశపరుపబడిన ఒక వైశ్యసభయు సందర్శించుట తటస్థించెను. మానవధర్మమునకు సంబంధించిన ముఖ్యవిషయములను చెప్పుచు [illegible] ధర్మకర్మలనవలంబించి జ్ఞానప్రాప్తిపొంది సుఖ్యముఖ్యము [illegible] లేదని [illegible] భగవంతుని ప్రార్థించుచున్నాను.

మొన్నటి గోలకొండపత్రిక [illegible] గు "వైశ్యబ్రాహ్మణుల బ్రాహ్మణులనుదూషించుటలు" అను వ్యాసము చూచుటతటస్థించెను. [illegible] వారి సభ [illegible] ".తేది ౨౦-౧-౩౮ న రోజున వరంగల్లు [illegible] సుబ్బారావుగుప్తగారి [illegible] అను [illegible] సభలో [illegible] గుప్త గారు [illegible] బ్రాహ్మణులు [illegible] బ్రాహ్మణులు [illegible] బ్రాహ్మణులమైనది అప్పుడు వైశ్యబ్రాహ్మణులరు దేంచినారు ? అని అట్లున్నాయిను.

పైవ్యాసము చూడగా, జరిగినసభ అర్యసమాజము [illegible] వైశ్యబ్రాహ్మణులు బ్రాహ్మణులను దూషించుటలు [illegible] సాల, భోగి బ్రాహ్మణులు [illegible] వైశ్యబ్రాహ్మణులు [illegible] వరంగల్ కొట్టుకుర్తి [illegible] వైశ్యులను [illegible] బ్రాహ్మణులయొక్క [illegible] తెలియుచున్నది. సాధారణముగ లోకవ్యవహారదృష్టితో [illegible] వైశ్యులను [illegible] వైశ్యులకొరకై ఓరుగల్లులో జరిగిన సభయందు [illegible] మానవధర్మరక్షణకు [illegible] పరిశీలించుచు, మానవధర్మరక్షణయందు [illegible] ప్రార్థన.

౫-౩-౩౮ ఫ.) ఏ: రాంనాథ్.

రాయచూరు ప్రదర్శనము

(ప్రభుత్వ ప్రకటనశాఖ)

రాయచూరులో ప్రభుత్వమువారి ప్రధానవ్యవసాయ పరిశీలనవ్యవసాయములో వ్యవసాయ ప్రదర్శనము ౧౯౩౮ జనవరి తేదిక మార్చబడినది

ఎచ్. సి. యస్. పోటీ పరీక్షా ఫలితము

(ప్రభుత్వ ప్రకటనశాఖ)

౧౯౩౮ వ సంవత్సరము [illegible] తేదినాడు జారీ చేసిన ప్రకటనలో [illegible] రాజ్యముగారి [illegible] వైద్యపరీక్షకుగూర్చి [illegible] అని తెలుపబడియుండెను. [illegible] వైద్యసంఘమువారు [illegible] ౧౯౩౮ నాడు జరిగిన [illegible] మెడికల్ బోర్డు వైద్యులచే [illegible] హైదరాబాదు [illegible] ప్రకటింపబడెను.

నిజాముమా నక్షత్రము [illegible] దర్శన యంత్రాభివృద్ధి

[ప్రభుత్వ ప్రకటనశాఖ]

బెంగళూరులోని "యిండియన్ యిన్స్టిట్యూటు ఆఫ్ సైన్సు" అను శాస్త్ర పరిశోధనసంస్థకు డైరక్టరుగానుండు సర్. సి. వి. రామన్, యఫ్. ఆర్. యస్., యం. యల్. గారు గతవారములో హైదరాబాదునకువచ్చి కొన్నిరోజులుండిరి. వారు నిజామియా అబ్జర్వేటరీ నక్షత్రశాలను చూచుటకుగ వచ్చినవారిని చూచుయంత్రశాలలో డైరక్టరుగారితో సదరు అబ్జర్వేటరీకి అస్ట్రోఫిజికల్ శాఖ నొకదానిని యేర్పరచు విషయమైయున్నది. ఈ శాఖలో పరిశోధనకవసరమగు [illegible] రంధముగల్గినట్టి [illegible] ఒక టెలెస్కోపు [illegible] స్థాపించు విషయమైయున్నది ఆలోచించుచు [illegible] రోజులు గడిపిరి.

భూకంపములు

ప్రభుత్వ ప్రకటనశాఖనుండి

౧౯౩౮ డిసెంబరు ౧౫వ తేదినుండి [illegible] నిజామియా అబ్జర్వేటరీలో సిస్మోగ్రాఫు [illegible] భూకంపములు:—

తేది ౧౫. హైదరాబాదునుండి ౧౧౯౦ మైళ్ళదూరములో [illegible] గం. ౧౩ ని లకు ప్రారంభమైన చిన్నకంపము.

,, హైదరాబాదునుండి ౧౦౪౩ మైళ్ళదూరములో [illegible] గం. [illegible] ని.లకు గొప్పకంపము. ఇయ్యది [illegible] దక్షిణముకు సుమారు ౧౦౦ మైళ్ళదూరమున నిక్కుం కంపమున పుట్టియుండును

,, [illegible] గం. లలో చిన్న పాట

తేది ౧౬ ౧ గంటలలో ,,

,, ౬ గంటలలో ,,

తేది ౧౭ ౫ గంటలలో ,

,, ౧౪ గంటలలో ,,

,, ౨౧ గం ౧౪ ని లకు చిన్నపాట హైదరాబాదునుండి ౪౫౭౦ మైళ్ళదూరమున

తేది ౧౯ హైదరాబాదునుండి ౧౨౭౦ మైళ్ళ దూరములో ౧౬ గం. [illegible] ని లకు సుమారైన కంపము

తేది ౧౯. ౫ గంటలలో చిన్న పాట

౨౧ తేది. హైదరాబాదునుండి ౬౦ మైళ్ళదూరములో ౧౨ గం. ౧౧ ని లకు చిన్నపాట

,, హైదరాబాదునుండి ౧౦౦౦ మైళ్ళ దూరములో ౧౯ గం ౧౩ ని లకు చిన్నపాట

సూర్యాపేట విలేఖరికి సూచన

సూర్యాపేటనుండి యెవరో మాకు రెండు సార్లు వార్తలు పంపినారు ఎవరు వ్రాసినది జాడ చిక్కుటలేదు వానిపైన పేరు వ్రాతలు నిర్ణయింపలేము ప్రకటించుట వలనుపడదు. కాబట్టి యీ విలేఖరి యెవరో తమపూర్తి పత్తాను పేరును తామువ్రాయు వార్తలలో ప్రతిసారియు యిచ్చుచుండిననే గాని ఆవార్తలను పత్రికలో వేయువిషయమై ఆలోచింపజాలము.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ మార్గశిర బ॥ ౬

గురువారము

ప్రజలమునిసిపలు సంఘము

నగరపుబల్దియా హద్దులలోనుండువారి కష్టములనుబల్దియాకు తెలియజేయుచు వాటినివారణను పొందుచుండుటకును, బల్దియాచే జరుపబడు పరిపాలనము సక్రమముగా జరుగునట్లు చూచుటకును ప్రజలసంఘమొకటి యేర్పరుచుటకు ప్రయత్నము జరుగుచుండుట సంతోషవిషయము.

ఇట్టి సంఘమొకటి యుండుటవలన బల్దియా పాలనకు లోబడినవారియొక్క అభిప్రాయమును కేంద్రీకరించుటకు సాధ్యమగును. కేంద్రీకరింపబడిన అభిప్రాయముల కుండునంతబలము ప్రామాణ్యము మఱియొక తీరుననుండదు. బల్దియా ఒక విధముగ అధికారసంఘము. అనధికారమైనట్టి ప్రజా మునిసిపలు సంఘము వోటర్లకును బల్దియాకును మధ్యవర్తిగా నుండగలదు.

అటువంటి యీ ప్రజలసంఘముచే ధనబలము అధికారబలము గలవారియెడ పక్షపాతముచూపబడక వారితోపాటు నగరపు సరిహద్దులలోనుండు బీదజనులుకూడ న్యాయము పొందునట్లు జాగ్రత్త వహింపబడిన పక్షమున యీసంఘము మొత్తముపై యావత్తునగరమునకును యెంతో సేవచేయగలదగును. బయటమంచి అభివృద్ధిలోనుండునగరము అనిపేరు మ్రోగుచుండ, నగరములోపల దీనులును, అనేకకష్టములమధ్య నలుగుచుండువారును దరిద్రులును ఎగువారి అసంతృప్తి యెక్కువగా నుండుట పరువుకై ధనికునివలె నటించుచు కడుపులో మలమల మాడుచున్నట్లుండును.

మాఫీలు

స॥ ఘ॥ వ॥ నిజాం ప్రభుత్వమువారిచే యీసారి భూమిశిస్తులలో మాఫీలొసగుటకు ఆజ్ఞ దయచేయబడినట్లు వదంతులు అధికముగనున్నవి. జీడికల్లు గ్రామములో అట్టిమాఫీవిధము చాటింపబడినట్లు [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] మాఫీలొసంగబడినట్లు చాటింపబడలేదట.

కాబట్టి నిజముగా ప్రభుత్వమువారు రాష్ట్రమునకంతటికిని యిట్టిమాఫీలను యిచ్చుటకు ఆజ్ఞ గావించిరా లేదా యనుఅంశము సందేహముగానున్నది. అట్లు ఒసగబడినచో ముఖ్యముగా ప్రభుత్వప్రకటనశాఖవారిద్వారా ఆవిషయము స్థానిక పత్రికలకు ముందుగా అందియుండును. కాని మాకట్టివార్తయేమియు ప్రకటనశాఖనుండి రాలేదు. మరి ప్రభుత్వపక్షమునుండి ఒకగ్రామములో మాఫీచాటింపు యెట్లు చేయబడినది? ఈమాఫీ యేదోకొన్నిప్రాంతములకేనా? అట్లైనను ఒక్కప్రాంతమునందే ఒకగ్రామములో మాఫీలు ఉండుటయు మరియొక గ్రామములో లేకుండుటయు ఉండదుకదా! అట్లైనచో జీడికల్లులో చాటింపబడిన మాఫీలు చుట్టుప్రక్కల గ్రామములలో యెందుకు చాటింపబడలేదు? అంతయు సంశయమే.

శిస్తులుకట్టవలసినరోజులు వచ్చినవి రైతులందరు అతివర్షముచేతను, అనావర్షముచేతను, పశువులయొక్కయు, పైర్లయొక్కయు రోగములచేతను నష్టపడి మాఫీలకై, చాతకములు వర్షధారకువలె యెదురుచూచుచున్నారు. కాబట్టి ప్రభుత్వమువారు మాఫీలను ఒసంగుటకు సంకల్పించియుండినచో యేయే విధముగ మాఫీల నీయదలంచినారో వెంటనే పత్రికలన్నిటి ద్వారాకూడ వెల్లడిచేయుట మంచిది. ఇప్పుడు యెక్కువ శ్రద్ధతో పనిచేయుచున్న ప్రభుత్వ ప్రకటనశాఖవారు విషయముయొక్క సత్యము తెలియజేతురుగాక!

నవయువక ముదిరాజుసంఘము

అంతరంగిక మహాసభ

[విలేఖరి]

హైదరబాదు మామిళ్ళ రాజ శివరాజబహదూర్ గారి దేవిడి సమీపములోనున్న శ్రీయుత శేట్ హాకీం శంకరగంగయ్య ముదిరాజగారి గృహమందు శుక్రవారము ౨౧-౧౨-౩౪ ఉదయము ౧౧ గంటలకు సమావేశమయ్యెను సుమారు ౧౨౦ మంది ముదిరాజయువకులు దయచేసిరి ఆసభకు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు అధ్యక్షతవహించిరి

గతకార్యక్రమమును గూర్చిన నివేదికను శ్రీయుత జీ రామయ్యగారు చదివిరి. తరువాత అధ్యక్షులు మాట్లాడుచు „ముదిరాజసంఘము చాల హీనస్థితికి“ వచ్చుచున్నవిషయము మనము కన్నులార చూచుచునేయున్నాము. ఈవిషయమున మనసంఘములో కలవరముపుట్టి యిప్పుడీ నవయువకులు లేచినందున చాల ఆనందమైనది అన్నిసంఘములవారు తమతమ కులములయందలి దురాచారములను రూపుమాపి విద్యాభివృద్ధికై కృషిచేయుచున్నారు. ఇట్టిపరిస్థితులలో ముదిరాజ నవయువకులు నడుముకట్టి సంఘము స్థాపించుట అత్యవసరము ఇదివరకు ముదిరాజ మహాసభ చాలవరకు పనిచేసినది. అందులో ముఖ్యముగా శ్రీయుత కేశవులుగారు వారుయిప్పుడు యిక్కడలేక మనకు ౫౦౦ కోసులదూరములోనున్న సుమర్వ దగినదికాదు వెంటనే కీ. శే. రామకృష్ణయ్యగారినిగూడ వీరుయెన్ని కష్టములకోర్చి. చాదరీలతో యెదురాడి మనసంఘదురాచారములను మాన్పిరి. అందులో వేరు లేకన్ని. కొన్ని కారణములవలన, తోడులేనందున, పెద్దలసహాయము తప్పుఅయినందున ఈసంఘము దినదినము అభివృద్ధికి వచ్చుటకుబదులు హీనస్థితికి వచ్చినందున మిక్కిలి శోచనీయము. కాబట్టి నవయువకులకు తెల్పుటయేమనగ, మనము చేయుట కార్యములకు యెన్నియో విఘ్నములువచ్చినను మరలమన చాదరిమహాశయులు అడిగించినను; జంకక ధైర్యముతో పెద్దలసహాయముతో శక్తి వంచనలేమంచి పనిసాగించగలరని దైవమునుప్రార్థించుచున్నాను. మఱియు [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] ,, [illegible] గారు

కార్యదర్శులు ,, బి వెంకటస్వామిగారు

,, బి. రంగయ్యగారు

సహాయకార్యదర్శి జి. రామయ్యగారు

కోశాధిపతి ,, ఏం. మైసయ్యగారు

కార్యనిర్వాహకసభ్యులు.

శ్రీయుత ౧. వెంకటనర్సయ్యగారు మలకాపూర్

,, ౨. బి. నర్సింహులుగారు సికింద్రాబాదు

,, ౩. ఎం. ముత్యాలు కందస్వామిలైన్

,, ౪. పి. నారాయణస్వామి ,,

,, ౫. శేట్ హాకీం శంకరగంగయ్యగారు దుమాళ్ళ

,, ౬. టీ. అగయ్యగారు మహారాజ్ గంజ్

,, ౭ జీ. నరసింలుగారు గోషామహల్

,, ౮. వెంకటస్వామిగారు నాంపల్లి

,, ౯. బాలక్రిష్ణయ్యగారు సుల్తాన్ బజారు

,, ౧౦ ఏ. సత్యనారాయణగారు గౌలిగూడెం

,, ౧౧. లక్ష్మీపతిగారు యాకత్ పురము

రెండవ తీర్మానము

౧౯౩౪ డిసంబరు ౨౧వ శుక్రవారము సాయంకాలమున్న ఉసుమాను షాహీ జంగ్లీలతోబా దేవలయమునందు శ్రీయుత కృష్ణస్వామిగారు బల్దియా సభ్యులుగా గెల్పొందినందులకై నవయువకసంఘమునుండి సన్మానపత్రము సమర్పించుటకై తీర్మానించబడెను పిమ్మట కార్యదర్శిగారి కృతజ్ఞతావందనములతోను, పుష్పతాంబూలాదులతోను, అత్తరుపన్నీరులతోను నాటికార్యము ముగించిరి.

నగరమునఅంటువ్యాధులస్థితి

వారవార నివేదిక

స॥ ఘ॥ వ॥ నిజాంప్రభుత్వపు ఆరోగ్యశాఖాధ్యక్షుని నుండి క్రిందివిషయములు నివేదికవలన తెలియుచున్నవి.—

ప్లేగు

౨౨ డిసెంబరు ౧౯౩౪తో అంతమగువారములో నగరములోనివారికి ౧౫ మందికి తగిలెను; ౧౧ మంది చచ్చిరి. పరిహద్దురాష్ట్రములలో ౭మందికి తగిలెను ౪గురుచచ్చిరి. ఇతరపట్టణములనుండి ఇద్దరు రోగులు ఐసొలేషను ఆసుపత్రిలో చికిత్సకై వచ్చిరి.

౫ యిండ్లనుండి ౫ ప్లేగుయెలుకలు చచ్చినవి పట్టుకొనబడినతర్వాత ఆయిండ్లను చుట్టుపక్కలనుండు యిండ్లను ఫినైలు గ్యాసునూనెలతో కడుగబడి గంధకపుపొగవేయబడెను. అందువల్ల మంచిఫలితము సమకూరెను.

ఎలుకలవేటయు, బోనులుపెట్టియు యెలుకలను పట్టుటయుంకను జరుగుచునేయున్నది. ఎలుకలబొందలలో గంధకపుపొగవేసి పూడ్చబడుచున్నవి

ప్లేగురాకుండుటకై ౧౨౯౯ మందికి ప్లేగుటీకాలు వేయబడెను.

ఇదే ౧డిసంబరు ౧౯౩౪తో అంతమగువారములో నగరములో నుండువారికి ౫గురికి ప్లేగుతగిలెను, ౩ముగ్గురు చచ్చిరి. సరిహద్దుగ్రామాలలో ౨ మందికితగిలి ఒక్కరుచచ్చిరి. ఇతరపట్టణములనుండి ఇరువురు ఐసొలేషన్ ఆసుపత్రిలో చేరిరి. వారిలో ఒకరుచచ్చిరి. ఒకరు సికింద్రాబాదునుండి ఆంతకుపూర్వము ప్లేగులేనిచోటచేరి అక్కడనే చచ్చెను. ప్లేగుయెలుకలు చచ్చినవి ౧౦యిండ్లనుండి పట్టుకొనబడెను. ఆయిండ్లు తర్వాత ఫినైలు గ్యాసునూనెలతో కడిగించబడి గంధకపుపొగ వేయబడెను. ఎలుకలు ఎత్తులతోను, బోనులతోను పట్టుకొనబడుచునే యుండెను. ఎలుకలబొందలును గంధకపుపొగవేసి పూడ్చబడుచుండెను.

మొదదు వెన్నెముకజ్వరము

డిసంబరుతో అంతమగువారములో ఐసొలేషను ఆసుపత్రిలో యీజ్వరముచే ఒకరు చచ్చిరి. ౨౨ డిసంబరుతో అంతమగువారములో సెంట్రలు జైలునుండి ఒకరు యీరోగముతగిలి ఐసొలేషను ఆస్పత్రిలో చేరిరి.

స్ఫోటకము, కలరా

ఈచెప్పబడిన యేవారములో గాని స్ఫోటకము, కలరా లేవు.

మొత్తముమీద యీరెండువారములలో నగరారోగ్యము చక్కగనుండెను.

తహసీల్దారుగారి దౌరా

తహసీల్దారుగారు ఇప్పగూడెమువైపు దౌరా వెళ్లినారు. అక్కడినుండి పాలకుర్తి, బమ్మెరవైపు వెళ్లగలరట. చెరువుకుంటల నీరింకిపోయినది. వరి పైరులు కోసినారు. వేసంగివరి నార్లుపోయుచున్నారు. వీరుజేసెలతనక్కీ వానకాలమో వేసంగియో తెలియదు.

అహింసా ప్రబోధము

లంచములుసహించని దువ్వం సా॥

(స్వకీయవిలేఖరి)

భువనగిరి, ౪_౩_౧౩౪౮

జీవరక్షాప్రచారకమండలివారు మొన్న టిదినము భువనగిరి గంజులో అహింసగురించి భజనకీర్తనలను పాడి ఉపన్యసించిరి సాయంత్రవేళ భువనగిరిగ్రామంలో మ్యాజిక్ లాంప్ ద్వారా (సినిమా) చూపుచు హింసాకృత్యమును మానుడని బోధించిరి. వందలకొలదిజనులువచ్చి మిక్కిలిఆదరముతో వినిరి.

ప్లేగుగడబడ

ఈనాలుగైదుదినములనుండి వంజరివాడపైపు ఎలుకలు పడుటయు రెండుమూడుకేసుల గూడజరుగుట ముతటస్థించెను జనులుమిక్కిలిభీతాహముచేయున్నారు. కొందరు కొందరు తమఇండ్లనువిడచివెళ్లిపోవుచున్నారు.

తబాదిలాలు

జనాబు దువ్వం సా॥ గారి తబాదిలాఅయ్యి క్రొత్తవారువచ్చిరి. వీరు ప్రజాహితకార్యములందు ఉత్సాహముగలవారనియు లంచగొండితనమును సహించరనియు తెలియుచున్నది

నాందేడులోక్రొత్తమార్పులు

గేమ్సుసంఘములు

[బాటపారి]

ఈమధ్య పర్భనీహైస్కూలు గేమ్సుసంఘములు నాందేడు హైస్కూలు విద్యార్థులతో పోటీ సలుపుట కరుదెంచెను. ఉభయపక్షములు అత్యంతోత్సాహముతో నాడిచూపరులనుసంతోషపరచెను మొత్తముపై పర్భనీవిద్యార్థులే సమర్థతతో నాడిరని యనవలసియున్నది.

దీపావళి మహోత్సవము

ఈసంవత్సరము రాష్ట్రములోనెల్లయెడల దీపావళిమహోత్సవము జరుపబడినటుల నాందేడులోగూడజరుపబడెను దీపావళినాడు దీపావళితో, విద్యుద్దీపములతో నాందేడుఒకవిధమగునూతనమగు తేజముతోనలరారుచుండెను.

గురుద్వారము

ప్రతిబాటసారి ఇచ్చటిగురుద్వారమును దిలకించవలయును. ఇందు గురుగోవిందులవారిసమాధికలదు. సిక్కుల ప్రాచీనౌన్నత్యమునసరించి యియ్యది భారతదేశములోని ద్వితీయమతస్థలము. మొదటిది అమృతస్థలము. సిక్కుల ప్రాచీననాగరికతను నిటవీక్షింపనవకాశములుకలవు. ప్రతిదినము సిక్కుమతస్థుడు గురుద్వారమునుదర్శించును. దీపావళి దసరా, ఏకాదశి. శివరాత్రిమొదలగుపర్వదినములలో సిక్కులెల్లను నిట భజనలుఉత్సవములు జరుపుచుందురు.

నాందేడులో క్రొత్తసౌకర్యములు

ఇయ్యది గోదావరితీరముననున్నది. ఇంతవరకుపురములోనిరోడ్లు యిరుకుగానుండెను. ప్రస్తుతము వెడల్పుగా చేయబడుచున్నవి. పురముమధ్యనూతనముగ క్లాకుటవరునిర్మింపబడినది. సినిమాటాకీసుహాలులకేమియుకొదవలేదు. ఇచ్చటినుండి రైల్వేబస్సులు, ఒకవైపుకంధారము, రెండవవైపుదీగ్లూరు, మూడవవైపు హింగోలి, నాలుగవవైపు పర్భని ఉస్మానాబాదులకు పోవుచుండుటవలన రాకపోకలసౌకర్యములుమెండుగనున్నవి. [illegible] విశేషము. [illegible]

క్రొత్త వ్యాపారములకు స్థానము

జిల్లాకు, కేంద్రస్థానముకాని పారిశ్రామికముగ మాత్రమే వెనుకబడియున్నది.

ప్రాచీన శాసనము

స్టేషన్ ఆక్కన్నపేటకు నాల్గుక్రోసుల దూరములో జాగీరుచలిమెడ అను గ్రామముగలదు. ఆ గ్రామమునకు అరమైలుదూరమున వేంకటేశ్వరదేవాలయముగలదు. అది చాలాప్రాచీనమైనది. ఆగుడిప్రక్కన నొకశాసనముగూడ కలదు. దేవునిపల్లెయని ప్రసిద్ధి. ఆగుడికి మారిపెట్టు నపలోగా నొకచిన్నపల్లెయున్నది. అందు ఆగ్రహారీకుడు వైష్ణవుడుకలడు. తక్కినవాలుగైదుయిండ్లు కాపువారలవి గలవు.

సప్తాహమహోత్సవము

శివభక్తభజనమండలి నిర్మల్

నిర్మలపురమునందు బ్రహ్మపురిశివాలయమునందు కార్తిక బ॥ ౯ మంగళవారము మొదలు బ॥ ౧౩ మంగళవారము వరకు భాగవతపారాయణపురాణాదులు, అహోరాత్ర భజనలు, మహాపూజలు, మహారుద్రాభిషేకముపంచోపనిషత్పారాయణాదులు శాస్త్రోక్తముగాజరిగెను ఈ కార్యమునకు కార్యనిర్వాహకుడు వేదమూర్తి బి. రాములు గారు, తదితరబ్రాహ్మణులు. ఈసప్తాహమునకు సహాయులు, నిర్మల వైశ్యుల గ్రామములోని యితరభక్తులు బి. రాములు గారు శక మందు శివాలయముఎదుట సభామంటపముప్రక్కన అనాథబాలికాశ్రమము స్థాపింపదలచుకొన్నారు.

టోల్ట్యాక్సు తగ్గింపు

(విలేఖరి)


జనగాం, ౩_౩_౪౮.—

౧ బహమన్ నుండి టోలు ట్యాక్సుబండికి [౨] అణాలచొప్పున వసూలగుచున్నది. ఈ విషయము వర్తకులు ప్రతిపత్రికు కరపత్రముల ద్వారా తెల్పవలెను. ఎందుకనగా అనేకులుఆలేరు మొదలగు స్టేషనులకు పోవుచున్నారు. భువనగిరి, నల్లగొండ మొదలగు చోట్లలోగూడా ట్యాక్సుతగ్గించినట్లు తెలియుచున్నది.

గీతాజయంతి

సుల్తానుబజారు బాలికలఉన్నత పాఠశాల

౨౨ డిసంబరు ౧౯౩౪ నాడుసాయంకాలము౩½గం. లకు సుల్తానుబజారు బాలికలఉన్నత పాఠశాలమందిరమున బాలికాసంఘపక్షమున రా రా శ్రీ దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారు బి.ఏ., బి.యల్. యం.బి.ఇ గారి అధ్యక్షతన గీతాజయంత్యుత్సవము అతివైభవముగా జరుపబడెను. అధ్యక్షులు గమయంతోపన్యాసములో బాలికలపాఠశాలయందలి విద్యార్థినులవిద్యా విజ్ఞానాభివృద్ధిని ఆశ్చర్యముగ మెచ్చుకొని ఆట్టియాభివృద్ధిని లిఖించిన ఆపాఠశాలసహాయార్థము రూ ౫౦ ల విరాళమును దయచేసిరి ఉత్సవవివరములన్ని రాబోవుసంచికలో ప్రకటింపబడును



శ్రీయుత అరిగే రామస్వామి గారు

వీరు యీహైద్రాబాదు నగరవాసులగు హరిజనులలో మెక్కువమందిచే బల్దియాకుప్రతినిధిగవరింపబడి ప్రభుత్వమువారిచేగూడ హరిజనుల ప్రతినిధిగ నామినేటు చేయబడినారు.

పురోహితులు

(విలేఖరి) జీడికల్లు

కార్తీక బ॥ ౯ నుండి పురోహితులు స్నానము చేయించె జీడిగుండములు తాత్కాలికగ్రామోద్యోగులు ఖబ్జా జేసుకొని గుండములవచ్చె దక్షిణాదానాదులు తామే తీసుకొనుచున్నారు. కావున పట్టి గ్రామోద్యోగులు [illegible] చియుచయానాము సేయించిరని పురోహితులు [illegible] లతుకు వెళ్లి దివానీదావా జేసినారు. పక్షులునిడుచుచున్నవి.

పురోహితుల దివానీదావాలు

(విలేఖరి)

జీడికల్లు ౩_౩_౪౮:—

కార్తీకశు॥ ౧౫ నుండి అమావాస్యవరకు [illegible]

[illegible] లున్నవి.]

తహసీల్దారుగారి ఆజ్ఞనుల్లంఘించుట

వరికుప్పకై రైతుకు దెబ్బలు

(విలేఖరి)

సిర్నాల. ౩౦ జై ౪౪ ఫస్లీ.—

జన్గామ తాలూకాలోచేరిన సీర్నాలయను గ్రామములో, ఒకరైతు వరికుప్పపై గ్రామోద్యోగులు. ముద్రబెట్టిరి. ఆరైతు పటేలుపట్వారీల అనే కరీతుల బతిమాలుకొనెను తుదకు వేసారి జీడికంటికి తహసీల్దారుగారి వద్దకివెళ్లి, "సర్కారీకిస్తు, ప్రతిసంవత్సరము, పటేలుపట్వారీలు అడగినప్పుడుయిచ్చినాను. ఏయేమికూడా బాకీలేదు. కాని ఈయేడు గ్రామోద్యోగులు నా వరికుప్పను జబ్తుజేసి, ముద్దరబెట్టినారు దీనినుండి పరువు [పతారా] నష్టమగును. [అనగ సర్కారు జబ్తుజేసిన సాహుకారు అప్పు పుట్టనివ్వడు ఆకుప్పలో వెడలినవడ్లనుండి సర్కారీకిస్తు భర్తీగానేదు.] కావునకుప్పగొట్టుకొనుటకు ఆజ్ఞయివ్వవలె"నని కోరి, ముప్పుతిప్పలబడి, గ్రామాధికారులపేరట, తహసీల్దారుగారి ము రాసిలా తీసుకవెళ్లి వారికిన్చెను. తర్వాత నిర్భయముగా కుప్పగొట్టుట మొదలుబెట్టగానే, పటేలు పట్వారీలువచ్చి యారైతును చావమోదిరట. ఆదిక్కులేని రైతురక్తసిక్తాంగుడై పడుచు లేచుచు, తహసీల్దారుగారివద్ద ఫిర్యాదుజేసుకొనెను. దయామయులగు తహసీల్దారుగారు, పోలీసుకు పొమ్మనెనట. పోలీసుఅదాలతుకు వెళ్లుమనెనట. విసిగివేసారి మరల తహసీల్దారుగారివద్ద మొఱబెట్టుకొనగా, వారు పటేలు పట్వారీల ఫౌరన్ పట్టుకరమ్మనుమనియొక చపరాసినితోలిరారు. వాదివైద్యశాలకు వెళ్లినాడు. జీడికంటికి సీర్నాల (౪) కోసులలోపల యున్నది. మరియు సూర్యాపేటనొడ్డుకు ఒకకోసు. ఇదిదారా దిగుగుచున్న వేళ. తహసీల్దారుగారు అంతవరకు వెళ్లి అనమాచారము గ్రహించి, యతనివడ్లు ఇప్పించి, గ్రామాధికారుల జ్యాస్తీయము విచారించుటకు అనుకూలసందర్భము ఇప్పుడతనివడ్లు దొంగలపాలు, అసహాలదాలతు పాలు, సర్కారీకిస్తు తప్పను. గ్రామాధికారులు తమకోరిక నెరవేరెనని. సంతోషపడు చున్నారు.

ఆరోగ్యశిశువార మహోత్సవము

(విలేఖరి)

గడచిన ౨౩-౧౨-౧౯౩౪ నాడు [illegible] మహారాజ శ్రీ [illegible] అధ్యక్షతన [illegible] ప్రస్తావన [illegible] ఆరోగ్య శిశు [illegible] ప్రదర్శించి [illegible] బహుమతులొసగబడునని [illegible] సంతోషించితిమి. [illegible] శ్రీ రెడ్డి [illegible] [illegible] శిశువారము [illegible] [illegible] ప్రశంసించి [illegible] ఏతద్గ్రామస్థుల [illegible] బాలలకు [illegible] [illegible].

హ. ఘః వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

హైద్రాబాదులో జరుగు తోటపనులయొక్కయు కోళ్లపెంపకముయొక్కయు, ప్రదర్శనము జరుగుసందర్భమున తగ్గింపుఛార్జి రిటర్ను టిక్కెట్లు

౧౯౩౫ జనవరి ౨౩ మొదలుకొని ౨౬ వ తేది వరకు, హైద్రాబాదులో తోటపనుల యొక్కయు కోళ్లపెంపకముయొక్కయు ప్రదర్శనము జరుగగలదు. ఆసందర్భమున యీరైల్వేపై యేస్టేషనునుండిగాని నాంపల్లి స్టేషనుకును కాచిగూడ స్టేషనుకును, క్రిందతెల్పబడియుండు తగ్గింపు ఛార్జిలకు పోనురాను ఉపయోగించు టిక్కెట్లు మొదటి, రెండవ, మూడవతరగతులలో ౧౯౩౫ జనవరి ౧౫ వ తేది మొదలుకొని ౨౬ వ తేదివరకు, రెండు తేదీలను కలుపుకొని, యివ్వబడును:—

మొదటి, రెండవ తరగతులు: ఒక ప్రయాణమునకగు ఛార్జియు పైగా అందులో 3 వంతున్న
మూడవతరగతి అన్నిబండ్లలోను: ఒక ప్రయాణమునకగు ఛార్జియు పైగా అందులో ముప్పావంతున్న.

అయితే అధమపక్షము క్రిందియంత మొత్తమునైన నుండవలెను,

మొదటి తరగతి	...	రూ	౧౫-౧౩-౧
రెండవ తరగతి	...	రూ	౮-౭-౦
మూడవతరగతి	...	రూ	౬-౩-౦

3 యేండ్లకు పైబడి ౧౨ యేండ్లకులోబడిన వయస్సుగల బాలురకు తగ్గింపుఛార్జిలలో సగము ఛార్జిచేయబడును.

ఈటిక్కెట్లు కొనినవారు తిరిగివచ్చుప్రయాణమును ౧౯౩౫ జనవరి ౩౧ వ తేది అర్ధరాత్రిలోగా ముగించవలెను.

హైద్రాబాదులో జరుగు తోటపనులయొక్కయు కోళ్లయొక్కయు ప్రదర్శనమునకు తీసికొనిపోవుప్రదర్శనవస్తువులపై హైద్రాబాదుకు పోవునప్పుడు పూర్తిఛార్జి వసూలుచేయబడును. అవి అమ్మబడనిచో యింటికి తిరిగివచ్చునప్పుడు వాటికి ఛార్జినసూలుచేయబడదు. ఈ తగ్గింపు ౧౯౩౫ జనవరి ౧౪ మొదలుకొని ౧౯౩౫ ఫిబ్రవరి ౧౦ వరకు రెండురోజులుకలసి అములులోనుండును.

సికింద్రాబాదు (దక్కన్) }
౨౨-౧౨-౧౯౩౪

ఆజ్ఞచే
డి బి బ్రెవరు
చీఫ్ కమర్షియల్ మేనేజరు

శ్రీ శ్రీ శ్రీ మహారాణిగారికి విజ్ఞప్తి

౧౫ బహమన్ నాడు ఔరంగాబాదు స్త్రీలసంఘము వారు మనమహారాణి [ప్రభువు గారి ధర్మపత్ని] గారికి వినతిపత్ర మర్పించుకొనిరి. దానిలో శ్రీ శ్రీ గారి యౌన్నత్యమును సుగుణసంపదయు వేనోళ్ల పొగడబడినవి. శ్రీ శ్రీ వారు సంతసించి వచ్చిన ప్రముఖులను పూలచెండ్లు బహుమానముగా నొసగి సన్మానించిరి. తోటలో విహారముచేయ నాజ్ఞయిచ్చిరి.

కన్నము దొంగతనము

సిద్దంబరు బజారులో పీరబట్లు కోమగా విక్రయించు కోకదుకాణమునకు కన్నము వేసి దోచుకొనిరి. పోలీసులు వెదకు చున్నారు.

అఖిలభారత వైదికులు మహాసభ

ఢిల్లీలో జరుగు మహాసభకు సికింద్రాబాదునుండి పలువురు వెళ్లుచున్నారు. ౨౬, ౨౭, ౨౮, ౨౯ డిసెంబరులలోనిది జరుగును.

నగరపోలీసులకు క్రొత్తమోటారుబస్సులు

నగరపోలీసువారికొరకు రెండు క్రొత్త మోటారుబస్సులు కొనవలసినదని ప్రభుత్వమువారు అంగీకరించినారు.

డా. షౌకతలీయొక్క అన్నగారిరాక

ఖాన్ సాహెబు జుల్ఫికారలీగారు రాంపుర సంస్థానమునుండి వచ్చినారు. వీరు డా: మహమ్మదలీ షౌకతలీ గారి అన్న. వీరు నవాబు అక్బరయార్జంగు బహద్దరు గారి యొద్ద వసతియందున్నారు.

హిందూస్త్రీ కుమార్తెతో తురకలలో కలియుట

లక్ష్మీబాయియను నొక స్త్రీ కుమార్తెసహితముగా గత శుక్రవారమునాడు మక్కామసీదులో తురకలలో కలసెను. తల్లిపేరు ఫాతిమాబీ, బిడ్డపేరు అయిషాబీయట!

హైదరాబాదుకు విమానపుటపా

టపాగొనిపోవు విమానములు మననగరములో ఆగుచుండునట్టి ఏర్పాటులను ప్రభుత్వమువారు అంగీకరించినారు. వారమునకు రెండుసార్లు విమానములు వచ్చును. ఆరంభమున ౪ జనవరినాడు బొంబాయినుండి టపావచ్చును. ఆదేవిధముగ జనవరి౭ తారీఖున మద్రాసునుంచి టపా రాగలదు. ఇదివరకు ఈటపా బళ్లారిమీదుగా పోవుచుండెడిది. ఇప్పుడు హైదరాబాదుమీదుగా పోవును. కరాచినుండి మన హైదరాబాదునకు టపా ౧ దినమునకు రాగలదు.

సిరస్తాదారి పరీక్ష

టపాశాఖయొక్క సిరస్తాదారిపరీక్ష ౯ ఇస్ఫందారు నాటినుండి ప్రారంభమగును.

ప్రభుత్వముద్రణాశాఖలో తురకలపై సదయ

ప్రభుత్వమువారి ముద్రణాశాఖాధికారియగు శ్రీయుత శిబ్లీ గారు రంజాను నెలలో తనకార్యాలయముయొక్క సమయములను తురకలకొరకు ౭ గం. నుండి ౧ గంట వరకు, ఇతర మతస్థులకు ౯ గంటల నుండి ౪ గంటల వరకును ఉంచవలయుననియు, తురకలను ౧ గంటకుమీద ఉంచవలసినట్లయితే వారికి ప్రత్యేకప్రతిఫలము ఇయ్యవలయునని యు ఆజ్ఞాపించిరి.

భూమికొరకు హత్య

మహబూబునగరము జిల్లాలోని మూసాపేటలో రంగు రెడ్డి కుటుంబములకు భూమివిషయమున వాదవివాదము జరుగుచు చాలకాలము గడచినది. ౧౦ బహమన్ నాడు పంట కళ్లములు సిద్ధమైనసమయమున మరల పోరాటము జరిగినది. ... మృతుడైనాడు. కొందరు ... నిర్బంధింపబడినారు. ... పై నారికేసు ... నిరాకరింపబడినది.

చీఫ్ ఆఫ్ దిస్టాఫ్

సైయుదోస్మీ తేమ్సు అనువారు సర్కారు సైనికవ్యవహారములపైన కలకత్తా వెళ్లినందున వారిస్థలములో లెఫ్టినెంటు కర్నలు సయ్యదుఅహమదు అనువారు పనిచేయుచున్నారు.

బ్రిగేడియరు


సైనికాధికారియగు మిర్జాఖాదరుబేగు సర్దారుబహాదరు అనువారు సర్కారుపనిమీద కలకత్తా వెళ్లిన కారణమున వారిస్థలమున లెఫ్టినెంటు కర్నలు ఫిలాయతు హుసేను అనువారు పని చూచుచున్నారు.

మ. ఘ. వ. నిజాంసంస్థానపురైల్వే

ప్రకటన

ఇప్పుడు హైదరాబాదు (దక్కన్) అఫ్జల్ గంజ్‌లో నెం ౫౯౮౭ గల యింట్లో నైజాం రైల్వేనగరపు బుక్కింగు ఆఫీసువున్నది. అది తేది ౧ జనవరి ౯౩౫ నాడు మొదలుకొని అఫ్జల్‌గంజ్‌లోనే అక్బర్ జాహిరోడ్డులో నైజాంరైల్వేరోడ్డు మెకానికల్ ట్రాన్స్‌పోర్టుసర్వీసు'యొక్క నగరపు గ్యారేజికి మార్చబడును.

సికింద్రాబాదు } (ఆజ్ఞవలన)
౨౦ ౧౨-౧౯౩౪ } చీఫ్‌కమర్షియల్ మేనేజరు



1918 సం॥రంలో స్థాపితము

వి. యస్. శాస్త్రి అండ్ సన్సు

సైంటిఫిక్ ఆప్టిషియన్సు
హిల్‌రోడ్డు సికింద్రాబాదు.దక్కన్

16 సంవత్సరములనుంచి నేత్రపరీక్షచేయుటలోను, లెక్కప్రకారం అద్దములుతయారొనర్చి సరి అయిన ఫ్రేముతో బిగించి న్యాయమయిన ధరలకు గ్యారంటీగా సప్లయిచేయుటలోను అనేక యోగ్యతాపత్రములు పొందినది మావలననేత్రములు పరీక్షచేయించుకొని తగిన అద్దములు పొంది సుఖంపుడు.

V. S. SASTRY & SONS
Scientific Opticians
Hill Street
Secunderabad—Dn

మలేరియా నివారణకు

అమీను కంపెనీ ఆంటిమలేరియా గుళికలు


స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు సమానముగా ఉపయోగకరమైనవి



ఈమందు అన్నివిధములైన జ్వరములు, చలి, వణుకుట వరుసజ్వరము, మలేరియా ప్రతిదినమువచ్చునట్టి లేక జలుబుగలిగించునటువంటి వానిని నిరోధించుటలో క్వైనాకంటె యెక్కువగా ఉత్తమమైన ఫలితమునుయిచ్చును. మరియు తీవ్రమైనజ్వరము, ముఖ్యముగా మలేరియాకు యీ గోలీలను ఉపయోగించుటచేనే జ్వరము ఆగిపోవును. స్త్రీలు, క్వైనా ఉపయోగించుటవలన వారికి వాపులు ఉత్పత్తియగును. మరియు విశేషముగాతీసికొన్న, కొన్ని సమయములలో అకాలమందే ఋతుమతులగుదురు. గర్భవతులకు క్వైనాఉపయోగించుటవల్ల సాధారణముగా గర్భస్రావము కల్గును. కావున క్వైనా యిచ్చుటచేత స్త్రీలకు వాపులుకల్గుట,మూత్రము మంటబుట్టుట యివిగాక యితరవిధముల జాడ్యములు కూడ ఉత్పత్తియగును. పురుషులకుకూడ దాని ఉపయోగమువలన వీర్యశక్తి తగ్గి ధాతునష్టమై మూత్రమార్గముపైన వాపులుగల్గును క్వైనాయొక్క యీనష్టములను పోగొట్టుటకై వైద్యులు బహుకాలమునుండి ప్రయత్నముచేసి లాభముగాంచలేదు. ఇప్పుడు అమీనుకంపెనీ ఆంటిమలేరియా గుళికలు పురుషులు స్త్రీలు పిల్లలు నిర్భయముగా చికిత్సకై ఉపయోగించుకొనవచ్చును. మరియు మందిలీకోష్ఠస్థితి బాగుండనప్పుడు బొబ్బలువచ్చురోగములు, టైఫాయిడు మొదలగుసర్వజ్వరములను నిరోధించుటలో గోలీలు చాలా లాభకారులు వెల సీసా ౧౦౦ గోలీలది ౧ కి హాలీ ౧-౮-౦. ప్యాకింగు ఛార్జి ప్రత్యేకము.

A. Amin & Co (Bombay)
Branch:— Excelsior Building
Hyderabad Deccan.

... బంగారము, ... వస్తువులు మా ... మాత్రమే. ... బారపడి చికొనకుడు.



... రోల్డు గోల్డు ... అయిన బంగారమును మించి యుండును. ... గ్యారంటీ. ఒకమంచి బ్రాస్లెటు ... ఉచితము ... నిండుగా ఉండును. ... గ్యారంటీ. ఒకహాండబాగు ... కలకత్తా.

పునాస, ఆబీ; కిస్తులలో మాఫీలు

జీడికల్లులో చాటింపు

మహారాజా బహద్దరుగారి విజయం

(స్వ. వి.)
జీడికల్లు; ౧౯-౩-౪౮ ఫ.

మన ప్రధానామాత్యులైన శ్రీకృష్ణప్రసాదుగారు జీడికంటి స్వామిని సేవించుకొనవలెనని యిక్కడికి విజయముచేసి సాయంకాలము సరిగా రమ్ముగా నగరముచేస్తిరి. వీరి విజయము పౌరులకు తెలియలేదు. గాన స్వాగతపత్రము మొదలగు సన్మానములు జరుపకపోయిరి యని పురవాసులు విచారించుచున్నారు. అర్చకుల కోరికపై శ్రీవారు "నేను ౧ రంజాన్ సన్ ౧౩౪౩ హిజ్రీ నాడు శ్రీకీర్తి మహారాజ రాజ చంద్రమౌళి దేవదర్శనము మా పిల్లలవెంబడ వచ్చి సేసుకొని కృతార్థుడనైతి. కావున సర్టిఫికెటు వ్రాసియిచ్చెదనని" అని స్వహస్తము చే వ్రాసి సంతకము పెట్టినారు. అర్చకులను స్వామివారి పూజా భోగాముల విషయము విచారించగా సర్కారీ కృపవలన స్వామి పేరట ఇనాంభూములు సుమారు రూ ౧౦౦ వరి యు నిత్యము రూ ౨ చొప్పున ౭౨౦ రూ లు మ. ఘ. వ. ప్రభువుగారి సరఫుఖాస్ బల్దానుండి దొరుకును. ఇంక ఖాల్సానుండి (౧౦౫) రూ ఏడాది ౧ కి రాగలవు. ఇంక మొక్కుబడుల ఆదాయము వేరేగలదు," అని చెప్పిరి. తమపరి స్వామిముందరి ముఖమంటపము మరమ్మతువిషయమై శ్రీవారిని విచారించగా తప్పనామే కట్టించెదనని, ప్రాతిమూలకమగు ఆజ్ఞ ఇచ్చెదనని, వాగ్దత్తమిచ్చిరట. అర్చకుల శ్రద్ధ ముందు గమనింపవలసియున్నది.

పౌరుల పొరపాటు

మహారాజాగారి ధర్మపత్నిగారు ఈ గ్రామం ఒక నెలరోజుల క్రిందట ఉత్సవములో వేంచేసి ౭ రోజులు బసచేసిరి. తర్వాత ఇప్పుడు శ్రీవారు ఒకరోజు నివసించిరి. కాని పౌరులు మా గ్రామములో ఫలానిధర్మకార్యము కావలెననిగాని మనవి జేసికొనలేదు. మనదృష్టములో నెవరు బాగుచేయగలరు. ప్రధానామాత్యులతో విన్నవించుకొనవలసిన విషయములు వందలకొలది విపత్సంపముండెను, కాని ఏమిలాభము? ప్రజకువిద్య లేమి ప్రభుత్వమువారితో చెప్పుకొనుటకు నాలుకాడదు. దయామయులగు ప్రభుత్వమువారే గ్రహించికనికరించవలెనని ప్రజల విశ్వాసము.

మాఫీలు

సర్కారీ కిస్తులలో ప్రతిరూపాయి ౧ కి రెండణాలచొప్పున పునాస ఆబీకిస్తులలో మాఫీ యివ్వబడినదని గ్రామములో చాటింపు అయినది. కాని చాలమంది యమ్మాలలో హైతుంకా తేల్చకపోవుట విచారకరము. సర్కారువారు తగినశ్రద్ధ వహించి సకాలములో మేల్లుచేయగలరని విశ్వసించుచున్నాను.

ఆత్మహత్యలు

బ్రాహ్మణ స్త్రీ సీతాకల్యాణ హరికథ చెప్పుట

[స్వకీయవిలేఖరి]
వరంగల్లు; ౧-౩-౧౩౪౮

వరంగల్, గిర్మాజీపేట, హనుమాన్ దేవళమందు రాజమహేంద్రపట్టణ కాపురస్తురాలైన నొక బ్రాహ్మణస్త్రీ ౫-౧౨-౧౯౩౮ బుధవారము రాత్రి ౭ గంటలకు సీతాకల్యాణము హరికథా రూపముగా కాలక్షేపముగావించినది. ఈ కాలక్షేపమునకు స్త్రీలుమాత్రమేవచ్చిరి. పురుషులు ముగ్గురో నల్గురో వచ్చియుండిరి. గతసంవత్సరం కార్తికమాసమందు ఆంజనేయభక్తసమాజమువారలు యెన్నియోహరికథాకాలక్షేపములు జరిపించిరి.

ఈసంవత్సరము ఈహరిదాసురాలి హరికథయే మొదటిది. ౧౦-౧౨-౧౯౩౮ సోమవారము నుంచి స్త్రీజనముకలిసి చూకలవెంకటలక్ష్మినరసమ్మ అను బ్రాహ్మణహరిదాసురాలిచే ఆంజనేయదేవాలయములో కాలక్షేపము రాత్రి ౭ గంటలనుంచి ౧౧ గంటలవరకుచేయనమకట్టి ప్రారంభించినారు. హరికథాశ్రవణముచే స్త్రీలు ఆనందమగ్నలగుచున్నారు.

స్వామికి బీదలహారతులు నిరాకరించిన అర్చకులు

వరంగల్లు ౫-౩-౧౩౪౮

వరంగల్ వెంకటేశ్వరస్వామివారి అర్చకులైన రామానుజవైష్ణవులు స్వామివారికి సుమారు వారమురోజులనుంచి అంబారిసేవజర్పుచున్నారు, స్వామివారిని అలంకరించి చేమంతిపుష్పహారములతో ఐరావతముపై వేంచేవుచేసి వీధివీధుల రేగించుటలో అర్చకులు ౧ రూపాయియిచ్చిన శ్రీమంతుల మంగళహారతులే స్వామివారికి యిచ్చుచు వచ్చిరి. పాపము బీదజనులు భక్తిచే తెచ్చిన మంగళహారతులను రూపాయియివ్వనిది తీసుకోమనినిరాకరించిరి.

శ్రీజీవరక్షాప్రచారకమండలి దక్షిణ హైద్రాబాదు

౧౨-౧౨-౧౯౩౮ సోమవారం రోజున రాత్రి ౮ గంటలకు కొమురవెల్లి కాశయ్యగారితోటలో జీవరక్షాజ్ఞానప్రచారకమండలివారు పాదాపుగ ౭౦ మందిని ఇచ్చి ఉపాడీ శేటులస్తాపోగుచేసి ప్రారంభములో ఉపన్యాసపూర్వకముగా మండలియుద్దేశము ను తెలిపి పిమ్మట సదిరి, హార్మోనియం, తబలా వాయిద్యములతో మధురముగా హిందీభాషలో గానముచేసిసభాసదులను ఆనందమగ్నులజేసిరి పూర్ణంచెందు శేటుగారుమునీం అనంతరం జీవరక్షాజ్ఞానమండలివారలను చేమంతిపూలహారములతో గౌరవించి ౧౧ గంటలరాత్రిసభనుముగింపజేసిరి.

ఆత్మహత్యలు

౧౧-౩-౧౩౪౮

వరంగల్ హన్మకొండకు ౬ మైళ్ల దూరమున కొండపర్తి అను నొక గ్రామమున్నది ఇచ్చట సుమారు ౮ రోజులక్రిందట వెల్మవారియింటిలో ౨౦ సంవత్సరములవయస్సుగల ఇద్దరుపిల్లల తల్లిగలదు. ౫-౬ సంవత్సరముల బాలిక పాఠశాలనుంచి అప్పుడేయింటికివచ్చినది. మూడుసంవత్సరములవయస్సుగల బాలుడు పనుకొనియుండెను. మొదట బాలికను యేమి కారణమునచ్చిరో ఇంటివారలు యిరుగుపొరుగువారలందరు చూచుచుండగనే బావిలోపడద్రోచి, పిమ్మట తాననున్న గృహములోనికిపోయి నిద్రలోనున్న పిల్లవానిని లేవనెత్తి చంకలనిడుకొని పరుగెత్తుచు ౨ గంటలు పగలుసమయమున అందరుచూచుచుండగనే అదేబావిలోదుమికెను. ఎవ్వరు అడ్డగించరైరి. కొంతసేపటికి ఆయింటిలోనున్న నొకపురుషుడు బైటికివచ్చి బావిదిగిచూడగా పిల్లవాడుమాత్రముసజీవముగానుండ బైటికిదీసెను. తల్లిపిల్ల యిద్దరి మృతకళేబరములు బైటికితీయబడెను. మరునటి దినమునందు సబుయిన్స్పెక్టరు సూచరించెందుండెంటు పోలీసువారలువచ్చి పంచనామాచేసుకొని వాపసుపోయినారని తెలిసినది,

ఈ గ్రామములో యేకారణమునచ్చియో యీలాటి నేరములు పెక్కు అగుచున్నవని జనులు వాడుకొనుచున్నారు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-3-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కాల్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు—
గోలకొండపత్రికాకార్యాలయము తూప్రుబజారు
హైద్రాబాదు (దక్కన్).

REG. No. H. 45 Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy